SAKSHITHA
News
Download app
Get it on Play Store

# సాక్షిత

తెలుగు దినపత్రిక
www.sakshithanews.com

SAKSHITHA
EPAPER
Download app
Get it on Play Store

సంపుటి : 8 సంచిక : 217 మేడ్చల్ ఎడిటర్ - బీరం తేజోమూర్తి ఆదివారం 6-10-2024 పేజీలు : 8 వెల : 5/-




# మూసీ నిర్వాసితులకు అండగా ఉంటాం

## ఫామ్ హౌజ్‌లను కాపాడుకోవడానికే ప్రతిపక్షాల డ్రామాలు

## బాధితులకు ప్రత్యామ్నాయం చూపించి తీరుతాం - సీఎం రేవంత్

హైదరాబాద్ : మూసి నిర్వాసితులను ఆదుకునే అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం వారందరినీ ఆదుకుంటుందన్నారు. ఎవరినీ అనాదలను చేయబోమన్నారు. ప్రత్యామ్నాయం చూపిస్తామని హామీ ఇచ్చారు సీఎం. అంతేకాదు.. ఎవరైనా వచ్చి రెచ్చగొడితే వారి మాటలను నమ్మొద్దని, వారి ఫామ్ హౌజ్‌లను కాపాడుకోవడానికే డ్రామాలాడుతున్నారని సీఎం విమర్శించారు. శనివారం నాడు కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి(కాకా) జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆయన.. మూసీ నిర్వాసితులకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. మూసీ నిర్వాసితులు అధైర్యపడొద్దని.. ప్రత్యామ్నాయం చూపిస్తామన్నారు. మూసీ బాధితులకు అండగా ఉన్నట్లు మాట్లాడే వారంతా పేదలకు ఏం చేద్దామో.. వారిని ఎలా ఆదుకుందామో చెప్పాలని కోరారు. ఇళ్లు ఇద్దామా.. డబ్బులు ఇద్దామా.. ప్రభుత్వ స్థలాలు ఇద్దామా.. అని విపక్ష నేతలను సీఎం ప్రశ్నించారు. హైదరాబాద్ నగరాన్ని నీటి ప్రమాదం నుంచి కాపాడాలని.. ప్రజల మంచి కోసమే ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు సీఎం రేవంత్. మూసీ దగ్గర ఉన్న వాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాళేశ్వరంలో ఒక్క కుటుంబమే లక్ష కోట్లు మింగిందంటూ కేసీఆర్ కుటుంబం టార్గెట్‌గా తీవ్ర ఆరోపణలు చేశారు సీఎం రేవంత్. మూసి బాధితులు అందరిని ఆదుకోవడానికి పట్టుమని రూ. పదివేల కోట్లు కూడా కావన్నారు. పేదల కోసం పదివేల కోట్లు ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం వెనుకాడబోదన్నారు. ఈటెల రాజేందర్, కేటీఆర్, హరీష్ రావు సచివాలయానికి రావాలని.. ప్రజలకు ఏం చేద్దామో చర్చిద్దామని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. మూసీ విషంతో బతుకుతున్న నల్లగొండను ఎలా ఆదుకోవాలో చర్చిద్దామన్నారు. ఇలాగే వదిలేసి మూసీని మూసేద్దామా? అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ సబర్మతి రివర్ ఫ్రంట్ కోసం 64 వేల కుటుంబాలను తరలించారని.. కేవలం 16వేల కుటుంబాలకే పరిహారం ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటిదే హైదరాబాద్‌లో మూసీ రివర్ ఫ్రంట్ చేస్తే ఈటెల రాజేందర్‌కు వచ్చిన ఇబ్బంది ఏంటి? అని ప్రశ్నించారు.బీఆర్ఎస్ పార్టీ అకౌంట్‌లో రూ. 1,500 కోట్లు ఉన్నాయని.. అందులోంచి మూసీ బాధితులకు రూ. 500 కోట్లు ఇవ్వాలని సీఎం రేవంత్ డిమాండ్ చేశారు. ఈ డబ్బులను మూసీ నిర్వాసితులకు పంచిపెడదామన్నారు. గజ్వేల్‌లో కేసీఆర్‌కు వెయ్యి ఎకరాలు ఉందని.. అందులోకి 500 ఎకరాలు దానం చేస్తే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తానని సీఎం అన్నారు. కేటీఆర్‌కు జన్వాడలో 50 ఎకరాల ఫామ్ హౌజ్ ఉందని.. అందులో 25 ఎకరాలు ఇవ్వాలన్నారు. 'ఇవన్నీ దోచుకున్నవే కదా? మీ తాతల నుంచి వచ్చినవి కాదు కదా? 2009 నుంచి మీ ఆస్తులు ఎలా పెరుగుతూ వచ్చాయి.' అని కేటీఆర్‌ను సీఎం రేవంత్ ప్రశ్నించారు. రేస్ కోర్సు బయటకు తరలిద్దామని.. అంబర్‌పేటలో ఉన్న పోలీస్ అకాడమీని బయటకు తరలిద్దామన్న సీఎం.. అందులో పేదలకు ఇళ్లు కట్టిద్దామని చెప్పారు. పేదలకు న్యాయం చేయడానికి ఒక కమిటీని వేస్తామని.. అందులో ఈటెల రాజేందర్, కేటీఆర్, హరీష్ రావు, పొన్నం ప్రభాకర్‌ను సభ్యులుగా నియమిస్తామన్నారు. పేదల బాధ తనకు తెలుసునని.. ఏ పని చేసినా అడ్డుపడొద్దని రేవంత్ విజ్ఞప్తి చేశారు.

**కేటీఆర్ దీక్షపై సీఎం రేవంత్ రియాక్షన్..** కేటీఆర్ దీక్షపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. రెండు లక్షల వరకు ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేశామని సీఎం పునరుద్ఘాటించారు. రెండు లక్షలపైన రుణం ఉన్న వారికి.. పైన డబ్బులు కడితే మిగతావి ఇస్తామని చెప్పామన్నారు. రుణమాఫీ జరగలేదని కేటీఆర్ దీక్ష చేపట్టారని విమర్శించారు. రెండు లక్షల పైనున్న వాళ్లకు మాత్రమే రుణమాఫీ జరగలేదని సీఎం వివరించారు. రైతులు ఎవరూ వీరిని నమ్మొద్దని హితవు చెప్పారు రేవంత్. ఏమైనా సమస్యలుంటే కలెక్టర్‌ను కలిసి అడగాలని.. సమస్యను పరిష్కరిస్తారన్నారు. సోషల్ మీడియాతో అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ నాయకులు కలలు కంటున్నారని.. చిల్లర పనులు చేస్తే చర్లపల్లి జైలుకు వెళతారని చురకలంటించారు సీఎం.

**వివేక్‌కు మంత్రి పదవి..?.** ఇదే సమయంలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌కు మంత్రి పదవిపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల్లో వెంకట స్వామి కుటుంబం పాత్ర ఖచ్చితంగా ఉంటుందన్నారు. అంతేకాదు.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ మరుగున పడొద్దని కాకా ఆలోచించారన్నారు. సోనియాగాంధీ, ప్రణబ్ ముఖర్జీని ఒప్పించి టీఆర్ఎస్‌తో పొత్తు కుదిర్చారన్నారు. టీఆర్ఎస్‌కు 42 ఎమ్మెల్యే, 5 ఎంపీ సీట్లు ఇప్పించడానికి ప్రధాన కారణం కాకా నే అని అన్నారు. కాకా వల్లనే ఆనాడు బీఆర్ఎస్(టీఆర్ఎస్) బలపడిందన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత అసూయతో కాకాను వదిలేశారని సీఎం విమర్శించారు. మల్లిఖార్జున ఖర్గే సూచనతో వివేక్ వెంకటస్వామిని తిరిగి కాంగ్రెస్‌లోకి తీసుకువచ్చానని రేవంత్ రెడ్డి చెప్పారు. వెంకటస్వామి సూచన మేరకే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు చేపట్టారని.. తుమ్మిడి హట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును నిర్మిస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ నిర్మించిన కాళేవ్వరం ప్రాజెక్టు మన కళ్లముందే కట్టడం, కూలిపోవడం కూడా జరిగిందని సీఎం విమర్శించారు.

## హరియాణా ఎగ్జిట్ పోల్స్.. కాంగ్రెస్‌కే మొగ్గు!

హరియాణా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసిన వెంటనే వివిధ సర్వే సంస్థలు ఎగ్జిట్ పోల్స్ అంచనాలను వెలువరించాయి. 90 ఆసెంబ్లీ నియోజకవర్గాలున్న ఈ రాష్ట్రంలో.. ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే కనీసం 46 స్థానాల్లో విజయం సాధించాల్సి ఉంటుంది. మెజార్టీ సర్వే సంస్థలు కాంగ్రెస్ పార్టీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని అభిప్రాయపడ్డాయి. అసెంబ్లీ ఎన్నికల వేళ హరియాణాలో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారాయి. దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న హరియణా పీఠాన్ని సొంతం చేసుకునేందుకు భాజపా, కాంగ్రెస్ తమ శక్తికి మించి కృషి చేశాయి. వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని భాజపా, ఎలాగైనా అధికారం చేజిక్కించుకోవాలని కాంగ్రెస్ తీవ్ర ప్రయత్నాలు చేశాయి. శనివారం పోలింగ్ దశ ముగియడంతో వివిధ సర్వే సంస్థలు ఎగ్జిట్ పోల్స్ అంచనాలను ప్రకటించాయి.

**పీపుల్స్ పల్స్ సర్వే ప్రకారం..** కాంగ్రెస్ 55 స్థానాల్లో విజయం సాధించే అవకాశం ఉంది. భాజపా 26, ఐఎన్‌ఎల్‌డీ 2–3, జేజేపీ 0–1, ఇతరులు 3–5 స్థానాల్లో విజయం సాధించే అవకాశం ఉంది.

**రిపబ్లిక్ మ్యాట్రిజ్:** కాంగ్రెస్: 55–62, భాజపా 18–24, **ఐఎన్‌ఎల్‌డీంబీఎస్పీ:** 3–6, జేజేపీ: 0–3, ఇతరులు: 2–5

**ధ్రువ్ రీసెర్చ్:** కాంగ్రెస్: 57–64, భాజపా: 27–32, ఇతరులు: 5–8

**దైనిక్ భాస్కర్:** కాంగ్రెస్: 44–54, భాజపా: 19–29, జేజేపీ: 0–1, ఐఎన్‌ఎల్‌డీ 1–5, ఇతరులు 4–9

**పి-మార్క్:** కాంగ్రెస్ం: 44–54, భాజపా: 15–29, జేజేపీ:0, ఐఎన్‌ఎల్‌డీం: 3–6, ఇతరులు:0

## మీ అందరిపై పరువు నష్టం దావా వేస్తా: కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు..

రంగారెడ్డి: తెలంగాణ రైతులకు పూర్తి రుణమాఫీ చేయాలని, ఎకరాకు రూ. 15వేలు చొప్పున రైతు భరోసా ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. గతేడాది డిసెంబర్ 9వ తేదీనే రుణమాఫీ చేస్తానని సీఎం చెప్పారని కేటీఆర్ అన్నారు. 10నెలలు గడిచినా ఇంతవరకూ పూర్తి మాఫీ చేయలేదని మండిపడ్డారు. సీఎంగా మొదటి రోజే రుణమాఫీ ఫైలుపై సంతకం పెడతానని చెప్పారని, ఇటీవల రుణమాఫీ అంటూ ఉదరగొట్టారు తప్ప.. రైతులకు లబ్ధి చేకూర్చలేదని కేటీఆర్ ఆరోపించారు.

రంగారెడ్డి జిల్లా కందుకూరులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ రైతు ధర్నాలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిపై పలు విమర్శలు గుప్పించారు.

**అందుకే ఓట్లు..** ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడుతూ.." తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆరు గ్యారెంటీల పేరుతో రేవంత్ రెడ్డి ఎక్కడ దేవుడు కనిపిస్తే అక్కడ ఒట్లు వేశారు. అనంతరం అధికారంలోకి వచ్చి ప్రజలను నిలువునా మోసం చేశారు. ప్రజలు మోసం చేసే వారినే నమ్ముతారని రేవంత్ రెడ్డి ముందే చెప్పారు. రైతు బోనస్ పేరుతో రూ.500 ఇస్తామని చెప్పారు. రైతు భరోసా పేరిట ఏటా రూ. 15వేలు ఇస్తామని అన్నారు. ఇప్పుడు రైతు బంధు.. రైతు భరోసా రెండూ లేకుండా చేశారు. రైతులను ఎటూ కాకుండా చేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాలను ముఖ్యమంత్రి మోసం చేశారు. వృద్ధులు, మహిళలకు ఫించన్లు అన్నారు. బతుకమ్మ చీరలు ఇప్పటివర కూ ప్రజలకు



ఇవ్వలేదు. అసలు బతుకమ్మ పంగడ పండగలా ఉందా?. ఇందిరమ్మ ఇళ్లు కడుతామని చెప్తే ప్రజలు ఓట్లు వేశారు. ఇళ్లు కూలగొడుతామంటే ఓట్లు వేయలేదు. పది నెలల్లో ఒక్క మంచి పనైనా చేశారా?.

**ఫ్యూచర్ సిటీ కడతారట..** రుణమాఫీ చేసేందుకు డబ్బులు లేవని చెప్పే నేతలు రూ. 1.50లక్షల కోట్లతో మూసీ ప్రక్షాళన చేస్తారట. ప్రజలకు పథకాలు, మంచి చేస్తే కమీషన్లు రావు. మూసీ ప్రాజెక్టు అయితే రూ. 25నుంచి రూ. 30వేల కోట్లు దోచుకోవచ్చు. మూసీ ప్రక్షాళన అనేది కేవలం పైసలు కొట్టేయడానికే. పేదోళ్లను కొట్టి పార్టీ పెద్దలకు కమీషన్లు పంపి సీటు కాపాడుకోవటం కోసమే మూసీ ప్రాజెక్టును రేవంత్ రెడ్డి చేపట్టారు. ఫార్మా సిటీ కోసం తీసుకున్న భూములను తిరిగి ఇచ్చేస్తామంటూ ముఖ్యమంత్రి, మంత్రులు చెప్పారు. మీకు ఎవరికైనా భూములు తిరిగి ఇచ్చారా?. ఉన్న సిటీని పట్టించు కోకుండా ఫ్యూచర్ సిటీ కడతానని సీఎం చెప్తున్నారు. ఆర్‌ఆర్‌ఆర్‌కు సంబంధించి కేంద్రం వాటాతో పూర్తి చేయాలని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నించింది. కానీ ఆర్‌ఆర్‌ఆర్ సౌత్ భాగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే చేస్తుందని సీఎం రేవంత్ చెప్తున్నారు.

అప్పుడే కాంట్రాక్టల పేరుతో భారీగా డబ్బులు దోచుకోవచ్చని ఆయన ప్రయత్నం చేస్తున్నారు. కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సహా ఆస్మదీయులకు కాంట్రాక్టులు ఇచ్చేందుకే సీఎంలా కాకుండా ఒక రియల్ ఎస్టేట్ బ్రోకర్‌లా సీఎం వ్యవహరిస్తున్నారు.

**పొంతనే లేదు..** రుణమాఫీ అందరికీ అందిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్తున్నారు. అయ్యిందో లేదో మీ సొంత ఊళ్లో అడుగుదామని సవాల్ చేస్తే ఇంతవరకూ సమాధానం లేదు. రుణమాఫీ ముందుగా రూ. 48వేల కోట్లు అన్నారు. క్యాబినెట్‌లో రూ. 31వేల కోట్లు అని చెప్పారు. బడ్జెట్‌లో రూ. 25వేల కోట్లు పెట్టారు. ఆ తర్వాత రూ. 18వేల కోట్లు అన్నారు. వాళ్ల ఉప ముఖ్యమంత్రే ఏకంగా రూ. 7,500కోట్ల రుణంమాఫీ చేశామని చెప్పారు. ఎక్కడ రూ. 41వేల కోట్లు.. ఎక్కడి రూ. 7,500కోట్లు. ఏమైనా సంబంధం ఉందా?. చారాణ రుణమాఫీ చేసి మొత్తం రుణమాఫీ చేశామని చెప్పుకుంటున్నారు. ముఖ్యమంత్రి గారూ.. ఇక రాష్ట్రంలో మీరు తిరిగే పరిస్థితి లేకుండా పోతుంది.

# ఇక తగ్గేదేలే...

## హైడ్రాకు మరిన్ని స్పెషల్ పవర్స్




# హైడ్రా ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం.. గెజిట్ విడుదల

హైదరాబాద్: హైదరాబాద్ విపత్తు స్పందన, ఆస్తుల పర్యవేక్షణ, పరిరక్షణ ఏజెన్సీ(హైడ్రా)కి విస్తృతాధికారాలు కల్పిస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. ఈ మేరకు శనివారం రాజ్‌భవన్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో ఇకపై హైడ్రా చేపట్టబోయే అన్ని కార్యకలా పాలకు చట్టబద్ధత లభించింది. ఈ చట్టాన్ని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదించనున్నట్లు తెలుస్తోంది. అప్పటివరకు హైడ్రాకు ఈ ఆర్డినెన్స్ రక్షణగా ఉండనుంది. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఆర్డినెన్స్‌పై గవర్నర్ పలు సందేహాలు వ్యక్తం చేయగా.. పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ నివృత్తి చేయడంతో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోద ముద్ర వేశారు. చెరువులు, కుంటలు, నాలాలు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు, ఆట స్థలాలు సహా ప్రభుత్వ ఆస్తుల్ని సంరక్షించడంతో పాటు ప్రకృతి వైపరీత్యాల సమయంలో రక్షణ చర్యలు, భారీ వర్షాలు కురిసినప్పుడు ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుని క్రమబద్ధీకరించడం, అగ్నిమాపకశాఖ సేవలకు ఎన్‌వోసీ జారీచేయడం తదితర లక్ష్యాలతో జులై 19న జీవో ఎం.ఎస్ 99 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసింది.

రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల పరిధిలో ఓఆర్ఆర్ వరకు ఉన్న ప్రాంతాన్ని హైడ్రా పరిధిలో చేర్చారు. హైడ్రా ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ విభాగం, విపత్తు నిర్వహణ విభాగాలు ఇప్పటికే పనిచేస్తుండగా.. ఆర్డినెన్స్‌తో మరిన్ని కీలక అధికారాలు హైడ్రాకు దఖలు పడ్డాయి. ఆ విభాగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఇటీవలే పలువురు ఉన్నతాధికారులు సిబ్బందిని ప్రభుత్వం కేటాయించింది. మరో పక్క మూసీ నిర్వాసితులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి వాకి న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటించారు. ఇక హైడ్రా మరింత స్పీడందుకోనుందనే చెప్పాలి.



## మహిళపై 72 మంది రేప్ చేసిన కేసు
# వీడియో ఆధారాలు చూసేందుకు ప్రజలకు అనుమతి

ఓ వ్యక్తి తన భార్యకు మత్తుమందు ఇచ్చి.. పలువురితో అత్యాచారం చేయించిన ఘటన ఫ్రాన్స్‌లో సంచలనం రేపిన విషయం తెలిసిందే. ఈ కేసు విచారణ సందర్భంగా న్యాయమూర్తి సంచలన నిర్ణయం వెలువరించారు. వీడియో ఆధారాలు ప్రదర్శిస్తున్నప్పుడు కోర్టులో ఉన్న సాధారణ పౌరులు కూడా చూడొచ్చని వెల్లడించారు. అయితే ఆ సమయంలో సున్నిత మనస్కులు, మైనర్లు కోర్టు పరిసరాల్లో ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాస్తవాలను వెలికితీసే క్రమంలో కచ్చితంగా అవసరమైతేనే వాటిని ప్రదర్శించనున్నారు.

**అసలు కేసు ఏంటంటే..? :** ఫ్రాన్సులోని ఓ ప్రభుత్వ రంగ సంస్థలో ఉద్యోగి అయిన 71 ఏళ్ల నిందితుడు.. భార్యపై కొన్నేళ్ల పాటు అత్యంత పాశవికంగా వ్యవహరించాడు. రాత్రి పూట ఆమె తినే ఆహారంలో రహస్యంగా డ్రగ్స్ కలిపి తినిపించేవాడు. ఆమె మత్తులోకి జారుకున్న తర్వాత ఇంటికి కొందరు వ్యక్తుల్ని రప్పించేవాడు. వారు ఆమెపై లైంగిక దాడికి పాల్పడుతుంటే, రహస్య కెమెరాల్లో రికార్డు చేసేవాడు. ఇలా దాదాపు పదేళ్లపాటు ఆమెపై అకృత్యాలు కొనసాగాయి. 2011 నుంచి 2020 మధ్య ఈ దారుణాలు చోటుచేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. 2020లో ఓ షాపింగ్ సెంటర్‌లో నిందితుడు కొందరు మహిళలను రహస్యంగా వీడియో తీస్తుండటాన్ని అక్కడి సెక్యూరిటీ గార్డు గుర్తించి పట్టుకున్నాడు. అనంతరం పోలీసులు అతడి ఫోన్, కంప్యూటర్‌ను తనిఖీ చేయగా.. భార్యపై అతడి అకృత్యాలు బయటపడ్డాయి. ఆమెపై పరాయి వ్యక్తులు లైంగిక దాడులకు పాల్పడిన వందలకొద్దీ ఫొటోలు, వీడియోలను పోలీసులు గుర్తించారు. ఇవి కేసుకు కీలకంగా మారాయి. మొత్తం 72 మందితో 92 సార్లు ఆమెపై అత్యాచారం చేయించినట్లు దర్యాప్తులో తేలింది. ఈ దురాగతాలకు పాల్పడిన వారి వయస్సు 26 నుంచి 73 ఏళ్ల మధ్యలో ఉంటుందని పోలీసులు వెల్లడించారు. వీరిలో 51 మందిని గుర్తించగా, మిగిలిన వారి ఆచూకీ ఇంకా తెలియరాలేదు. తాజాగా ఈ కేసు విచారణ చేపట్టారు. ఇదిలాఉండగా ఈ కేసుపై బహిరంగ విచారణ చేపట్టాలని బాధితురాలు న్యాయస్థానాన్ని కోరారు. "దశాబ్దం పాటు నాకు తెలియకుండానే నాపై దారుణాలు జరిగాయి. ఇలాంటి వాటిపై మహిళలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. భవిష్యత్తులో మళ్లీ ఇలాంటివి జరగకుండా ఉండాలంటే దీనిపై బహిరంగ విచారణ జరగాలి" అని ఆమె ఇప్పటికే కోరారు.




# ఫేక్ వెబ్‌సైట్లకు గూగుల్ చెక్

గూగుల్‌లో ఏ అంశం గురించి సెర్చ్ చేసినా దాని తాలూకా నకిలీ ఖాతాలు దర్శనమిస్తుంటాయి. అది కంపెనీ అధికారిక ఖాతానేనా? కాదా? అనే విషయం తెలియకపోవడంతో చాలా మంది మోసపూరిత ఖాతాలనే వినియోగిస్తున్నారు. దీంతో బాధితుల సంఖ్య పెరుగుతోంది. వీటిని అరికట్టేందుకు ప్రముఖ సెర్చ్ ఇంజిన్ గూగుల్ నడుంబిగించింది. అందులోభాగంగా తన సెర్చ్ రిజల్ట్స్‌లో కనిపించే ఫలితాలకు వెరిఫైడ్ బ్యాడ్జ్ అందించేందుకు సిద్ధమైంది. "కంపెనీలకు సంబంధించిన అధికారిక ఖాతాలను గుర్తించేందుకు కొత్త ఫీచర్లు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. ప్రస్తుతం గూగుల్‌లోని నిర్దిష్ట వ్యాపారాల వెబ్‌సైట్ల పక్కనే చెక్ మార్క్‌లను చూపించేలా పరీక్షలు నిర్వహిస్తున్నాం" అని గూగుల్ అధికారులు వెల్లడించారు. ఇప్పటికే గూగుల్ సెర్చ్ ఫలితాల్లో మైక్రోసాఫ్ట్, మెటా, యాపిల్ కంపెనీల అధికారిక సైట్ లింక్ పక్కన బ్లూ వెరిఫైడ్ బ్యాడ్జ్ కనిపిస్తోందని ధవెర్జ్ నివేదించింది. టెస్టింగ్ దశలో కొందరు యూజర్లకు మాత్రమే ఈ ఫీచర్ అందుబాటులోకి వచ్చినట్లు తెలుస్తోంది. అయితే గూగుల్ ఈ సదుపాయాన్ని ఇంకా రోలవుట్ చేయలేదు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వాట్సప్‌ల్లో అధికారుల ఖాతాను గుర్తించేందుకు వెరిఫైడ్ బ్యాడ్జ్‌లు అందుబాటులోకి వచ్చాయి. వాటి సాయంతో ఫేక్ ఖాతాలను సులువుగా గుర్తిస్తున్నాం. ఇకపై అలాంటి సదుపాయమే గూగుల్ సెర్చ్ రిజల్ట్స్‌లోనూ కనిపించనుంది. మోసపూరిత కంటెంట్‌ను గుర్తించి వాటిని సెర్చ్ రిజల్ట్స్‌లో చూపించకుండా ఉండేందుకు గూగుల్ ఇప్పటికే ఆటోమేటెడ్ సిస్టమ్‌లను ఉపయోగిస్తున్న విషయం తెలిసిందే.

## బెంగాల్‌లో మరో ఘోరం.. ఒంటినిండా గాయాలతో శవమై కనిపించిన బాలిక

కోల్‌కతా: కోల్‌కతా వైద్యురాలి హత్యాచార ఘటనను మరువకముందే బెంగాల్‌లో మరో ఘోరం చోటుచేసుకుంది. శుక్రవారం కోచింగ్ క్లాస్‌కు వెళ్లిన 11 ఏళ్ల బాలిక అనుమానాస్పద స్థితిలో ప్రాణాలు కోల్పోవడంతో ప్రజల్లో ఆగ్రహ జ్వాలలు చెలరేగాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బెంగాల్‌లోని సౌత్ 24 పరగణాస్ జిల్లాకు చెందిన ఓ బాలిక కోచింగ్ క్లాస్‌కు హాజరయ్యేందుకు శుక్రవారం ఇంటినుంచి వెళ్లింది. రాత్రి అయినా తిరిగి రాకపోవడంతో ఆమె కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలిక కోసం గాలిస్తున్న క్రమంలో శనివారం తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో ఓ పొలంలో ఆమె మృతదేహం లభ్యమైంది. ఒంటినిండా గాయాలు ఉండటంతో కిడ్నాప్ చేసి హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమానం వ్యక్తంచేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి నివేదికల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ దారుణానికి ఒడిగట్టినట్లు అనుమానిస్తున్న మోస్తకిన్ సర్దార్ అనే 19 ఏళ్ల యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనతో ఆగ్రహించిన గ్రామస్థులు తీవ్ర నిరసన వ్యక్తంచేశారు.

కర్రలతో పోలీసుస్టేషన్‌పై దాడి చేసి, అవుట్ పోస్ట్‌కు నిప్పుపెట్టారు. దీంతో పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు భద్రతా బృందాలను మోహరించారు. కాగా బాలికపై అత్యాచారం జరిగి ఉంటుందని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు సుకాంత మజుందార్ పేర్కొన్నారు. ఇన్ని అఘాయిత్యాలు జరుగుతున్నా బెంగాల్ ప్రభుత్వం నిందితులపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే మరో అమాయక బాలిక ప్రాణాలు కోల్పోయిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి మమతాబెనర్జీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## హరీష్.. బీఆర్ఎస్ ఎందుకు ఓడిపోయిందో ఆలోచించు: హనుమంతరావు




హైదరాబాద్: పదేళ్లు అధికారంలో ఉండి బీఆర్ఎస్ పార్టీ ఎందుకు ఓడిపోయిందో మేథోమదనం చేసుకోవాలని మాజీ ఎంపీ వి. హనుమంతరావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద రాళ్లు వేస్తున్నారు తప్పా బీఆర్ఎస్ ఎందుకు ఓడిపోయందో మాజీ మంత్రి హరీష్‌రావు ఆలోచించడం లేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులు ఏంటో తెలుసుకోవాలని చెప్పారు. గాంధీభవన్‌లో మాజీ ఎంపీ వి. హనుమంతరావు ఇవాళ( శనివారం) మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ వి. హనుమంతరావు మాట్లాడుతూ... హరీష్‌రావుకు అంతరాత్మ ఉంటే బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులు ఏంటో ఆలోచన చేయాలని హనుమంతరావు అన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితే రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకునే వారని తెలిపారు. రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం సీలింగ్ ఎత్తి వేయాలని ఎన్సీపీ (ఎస్పీ) చీఫ్ శరద్ పవార్ అన్నారని గుర్తుచేశారు. రిజర్వేషన్లకు మద్దతు ఇస్తామన్నారని తెలిపారు. శరత్ పవార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. త్వరలో ఓబీసీ మాజీ జాతీయ కన్వీనర్‌గా శరత్ పవార్‌ను కలుస్తానని చెప్పారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేశాక అన్ని రాజకీయపార్టీల్లో చలనం వస్తుందని అన్నారు. కులగణన చేశాకనే లోకల్ బాడీ ఎన్నికలు పెడితే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఇప్పుడే కులగణనకు సరైన సమయమని హనుమంతరావు అన్నారు.

## యాదాద్రిలో వైభవంగా గిరి ప్రదక్షిణ



యాదగరిగుట్ట: యాదాద్రి పుణ్యక్షేత్రంలో శనివారం ఉదయం భక్త జనులు 'గిరి ప్రదక్షిణ' చేపట్టారు. యాదాద్రీశుడైన నారసింహుడి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఈ గిరి ప్రదక్షిణ నిర్వహించింది. ఇందులో పాల్గొనేందుకు భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. తొలుత వైకుంఠ ద్వారం వద్ద పూజలు చేసి ప్రదక్షిణలో పాల్గొన్నారు. ఆలయ ఈవో భాస్కరరావు, ధర్మకర్త నరసింహమూర్తి, వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన భక్త బృందాలు పాల్గొన్నాయి.

## తెలంగాణలో 3 రోజుల పాటు వర్షాలు.. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు



హైదరాబాద్: రాష్ట్రంలో మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. శుక్రవారం పశ్చిమ – మధ్య దక్షిణ బంగాళాఖాతం వద్ద సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ. ఎత్తులో ఏర్పడిన ఆవర్తనం.. ఇవాళ పశ్చిమ – మధ్య బంగాళాఖాతంలో ఆంధ్ర ప్రదేశ్ తీరానికి చేరువగా సగటు సముద్ర మట్టానికి 1.5 కి. మీ. నుంచి 4.5 కి.మీ మధ్యలో కొనసాగుతున్నట్లు వెల్లడించింది. ఈ ప్రభావంతో తెలంగాణలోకి పశ్చిమ, వాయువ్య దిశ నుంచి గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఆవర్తన ప్రభావంతో శనివారం.. జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆదివారం యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలకు వర్ష సూచన ఉన్నట్లు పేర్కొంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు సైతం జారీ చేసినట్లు వాతావరణ కేంద్రం తెలిపింది.



## ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్
# ఐదు రాష్ట్రాల మోస్ట్ వాంటెడ్ కమాండర్ల హతం!

ఛత్తీస్‌గఢ్: ఛత్తీస్‌గఢ్‌లో శుక్రవారం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ఐదు రాష్ట్రాల మోస్ట్ వాంటెడ్ నక్సలైట్ కమాండర్లు కమలేశ్ అలియాస్ ఆర్కే, నీతి అలియాస్ ఊర్మిళ మరణించినట్లు సమాచారం.

ఈ ఎన్‌కౌంటర్ తర్వాత భద్రతా బలగాలు ఘటనా స్థలం నుంచి ఇప్పటివరకు 31 మంది మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నాయి. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశంలో భారీ ఎత్తున కూంబింగ్ కొనసాగుతోంది.

పోలీసుల నుంచి అందిన సమాచారం ప్రకారం.. దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు కమలేశ్ ఐదు రాష్ట్రాల్లో మోస్ట్ వాంటెడ్‌గా ఉన్నాడు. ప్రత్యేక మండల కమిటీ సభ్యుడిగా, అధికార ప్రతినిధిగా వ్యవహరించాడు. నీతి అలియాస్ ఊర్మిళ బీజాపూర్ జిల్లా గంగలూరు ప్రాంతానికి చెందినవారు. కాగా, కమలేశ్ ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ ప్రాంతానికి చెందిన వ్యక్తి అని తెలుస్తోంది.

**సిట్టింగ్ జడ్జితో విచారించాలని పౌర హక్కుల సంఘాల డిమాండ్..** ఛత్తీస్‌గఢ్‌లో శుక్రవారం చోటుచేసుకున్న భారీ ఎన్‌కౌంటర్‌పై పౌర హక్కుల సంఘాల నేతలు స్పందించారు. మృతుల ఫొటోలు, వివరాలను పోలీసులు వెంటనే విడుదల చేయాలని ఏపీ పౌర హక్కుల సంఘం కోరింది. ఈ ఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారించాలని డిమాండ్ చేసింది.

## ఏ మొహం పెట్టుకుని దీక్ష చేస్తావ్.. హరీష్‌కు జగ్గారెడ్డి సూటి ప్రశ్న



హైదరాబాద్, అక్టోబర్ 5: రుణమాఫీ అంశంపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య పెద్ద యుద్ధమే నడుస్తోంది. ఇచ్చిన హామీ ప్రకారం రుణమాఫీ చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతుండగా.. రుణమాఫీతో రైతులను కాంగ్రెస్ మోసం చేసిందంటూ బీఆర్ఎస్ విమర్శలు గుప్పిస్తోంది. ఈ అంశంపై ప్రతీరోజు ఇరుపార్టీల నేతలు ఒకరిపై ఒకరు మాటల తూటాలు పేల్చుతూనే ఉన్నారు. తాజాగా రుణమాఫీ అంశంపై కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పందించారు. రుణమాఫీకి సంబంధించి మాజీ మంత్రి హరీష్‌రావుకు జగ్గారెడ్డి ఛాలెంజ్ విసిరారు. రుణమాఫీపై చర్చకు బీఆర్ఎస్ సిద్ధమా అంటూ సవాల్ చేశారు. రుణమాఫీపై రైతులతో చర్చ చేద్దామని.. ఎల్లిగాడు, మల్లిగాడు కాకుండా కేసీఆర్ చర్చకు రావాలన్నారు.

**రుణమాఫీ కాలేదు నిజమే..కానీ...** "సీఎం రేవంత్ రెడ్డిని ఒప్పించి చర్చకు నేను తీసుకువస్తాను.. కేసీఆర్‌ను ఒప్పించి తీసుకువచ్చే కెపాసిటీ హరీష్‌కు ఉందా. అక్కడ, ఇక్కడ భయమైతే సిద్దిపేటలోనే చర్చ పెట్టు. మేం పబ్లిసిటీ దగ్గర ఫెయిల్ అయ్యాం. బీఆర్ఎస్ పార్టీ పబ్లిసిటీ దగ్గర పాస్ అయింది. సాంకేతిక కారణాల వల్ల కొందరికి రుణమాఫీ కాలేదని మేమే చెప్తున్నాం. హరీష్ రావు అసత్య ప్రచారం చేస్తున్నారు. ఆర్థిక శాఖను కేసీఆర్ దివాళా తీశారు. కేసీఆర్ తొమ్మిదిన్నర సంవత్సరాల్లో 8 కిస్తీల్లో లక్ష రుణమాఫీ చేయలేకపోయారు. రుణమాఫీ అందని రైతులకు ఏ కారణాల వల్ల అందలేదో వివరాలు తెప్పించమని అధికారులకు సీఎం ఆదేశించారు" అని వెల్లడించారు.

**గుండెను ఫ్రిజ్‌లో పెట్టారా?...** ఏ మొహం పెట్టుకొని హరీష్ ఢిల్లీ వెళ్లి దీక్ష చేస్తారని ప్రశ్నించారు. "తెలంగాణ ప్రజలను మోసం చేసినందుకు కేసీఆర్ ఎక్కడ ఉంటే అక్కడ నేను దీక్ష చేస్తా.. నిజమైన మోసం చేసిన కేసీఆర్ ఇంటి ముందు నేనే దీక్ష చేస్తా. హరీష్ ఢిల్లీలో దీక్ష చేసిన రోజే నేను కేసీఆర్ ఇంటి దగ్గర వెళ్లి దీక్ష చేస్తాను. రాహుల్ ఎక్కడ ఉంటాడో క్లారిటీ ఉంది. కేసీఆర్ ఎక్కడ ఉంటాడో తెలియదు. హరీష్ రావుకు స్క్రిప్ట్ ఇచ్చింది ఎవరో. హరీష్ డైలాగులకు డిక్షనరీలో కూడా అర్థాలు దొరకవు. కేసీఆర్ ది రైతు గుండె అని తొమ్మిదిన్నర సంవత్సరాల తర్వాత గుర్తు వచ్చిందా? మల్లన్న సాగర్ రైతుల వీపులు పగలగొట్టినప్పుడు రైతు గుండె ఏమైంది? ఖమ్మం రైతులకు బేడీలు వేసినప్పుడు కేసీఆర్ గుండె ఫ్రిజ్‌లో పెట్టారా? సంగారెడ్డికి కేసీఆర్ వస్తే అడ్డుకుంటా అని అంటేనే హరీష్, కేసీఆర్ రాలేదు. మా దగ్గర అంతా తోపులే. కొన్ని హార్డ్ తోపులు, కొన్ని సాఫ్ట్ తోపులు ఉన్నాయి. మాకు ఒక్కో నియోజకవర్గంలో ఒక్కో వెపన్ ఉంది. ఆటుపోట్లు తట్టుకొని నిలబడ్డవాళ్ళం మేము. మమ్మల్ని అడ్డుకోవడం కేటీఆర్ వల్ల కాదు. మహేష్ గౌడ్ మా బాస్" అంటూ జగ్గారెడ్డి పేర్కొన్నారు.

## రుణమాఫీ ఎగ్గొట్టి, మూసీ రాజకీయాలు.. కాంగ్రెస్‌పై కేటీఆర్ మండిపాటు



హైదరాబాద్: కాంగ్రెస్.. రైతు రుణ మాఫీ ఎగ్గొట్టి, మూసీలో మురికి రాజకీయాలు చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రైతు రుణమాఫీ పేరుతో అధికారంలోకి వచ్చి ఆ పార్టీ మోసం చేసిందన్నారు. "రైతు బంధు ఎగ్గొట్టి, మూసి పేదల ఉసురు పోసుకుంటున్న దుర్మార్గుడు ఎవరు?.. మహిళలకు వంద రోజుల్లోనే నెలకు రూ. 2,500 ఇస్తా అని చెప్పి తప్పించుకు తిరుగుతున్న మోసగాడు ఎవరు?.. అవ్వ, తాతలకు నెలకు రూ. 4 వేలు ఇస్తా అని చెప్పి ఎగ్గొట్టిన నయవంచకుడు ఎవరు?.. ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం ఇస్తా అని మాట తప్పిన దగావీరుడు ఎవరు? .. మూసీ సుందరీకరణ పేరుతో రూ. లక్ష 50 వేల కోట్ల లూటిఫికేషన్‌కు తెరతీసిన ఘనుడు ఎవరు? " అంటూ కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు.

**బ్లీచింగ్ కొట్టడానికీ డబ్బుల్లేవ్..** బతుకమ్మ పండుగ వేళ గ్రామాల్లో చెరువు వద్ద లైట్లు పెట్టడానికి, పరిశుభ్రత కోసం బ్లీచింగ్ పౌడర్ కొనడానికి డబ్బుల్లేని పరిస్థితులు వచ్చాయని కేటీఆర్ అన్నారు. 'బతుకమ్మ అంటే గిట్టదా..పట్టదా ఈ ముఖ్యమంత్రికి? ఆడబిడ్డల వేడుకకు ఏర్పాట్లు చేయడానికి మనసురాట్లేదా? పండుగపూట కూడా పల్లెలను పరిశుభ్రంగా ఉంచలేరా? చెత్తా చెదారం మధ్య మురికి కంపులో మన అక్కా చెల్లెళ్లు బతుకమ్మ ఆడుకోవాల్నా? పంచాయతీల్లో బ్లీచింగ్ పౌడర్ కొనడానికి.. చెరువు కట్టమీద లైట్లు పెట్టడానికి పైసల్లేని పరిస్థితులు దాపురించాయి. రాష్ట్ర పండుగను ఘనంగా నిర్వహించుకునేందుకు నిధుల్లేని దౌర్భాగ్యం ఎందుకొచ్చింది..? తెలంగాణ అస్తిత్వ సంబురంపై ఎందుకింత నిర్లక్ష్యం..? ప్రకృతిని పూజించే విశిష్ట పండుగను.. స్వచ్ఛమైన పరిసరాల్లో జరుపుకునే భాగ్యం కూడా లేదా మహిళలకు? బతుకమ్మ చీరలను ఇవ్వలేదు. ఇప్పుడు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా చేసుకోవాల్సిన అవసరం లేదని చెబుతున్నారా..?' అని కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు.

## ప్రకృతిని పూజించే గొప్ప పండగ బతుకమ్మ



రెజిమెంటల్ బజార్: ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం నెక్లెస్ రోడ్‌లోని బుద్ధ భవన్ వద్ద గల కర్బలా మైదానంలో ఈ నెల 10న నిర్వహించే బతుకమ్మ పండుగ ఏర్పాట్లను వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యవేక్షించారు. వేలాది మంది మహిళలు పాల్గొననున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా బతుకమ్మ పూర్తయ్యే వరకు ట్రాఫిక్ మళ్ళించేలా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. బతుకమ్మ ఆడే ప్రాంతంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా బతుకమ్మలను నిమజ్జనం చేసే హుస్సేన్ సాగర్‌లోని బతుకమ్మ ఘాట్‌లో కూడా లైట్లను ఏర్పాటు చేయాలన్నారు. వచ్చిన ప్రజల సౌకర్యార్థం త్రాగునీటి కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు. ఒక్క తెలంగాణ ప్రాంతానికే పరిమితమైన బతుకమ్మ పండుగ దేశ విదేశాలలో నిర్వహిస్తున్నారని, ఇది మనకెంతో గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో బేగంపేట కార్పొరేటర్ టి.మహేశ్వరి, రాంగోపాల్‌పేట మాజీ కార్పొరేటర్‌లు అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, అత్తిలి అరుణ గౌడ్, జీహెచ్ఎంసీ ఈఈ సుదర్శన్, వాటర్ వర్క్స్ జీఎం వినోద్, శానిటేషన్ డిఈ దేవేందర్ రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

## హర్ష సాయి.. ఇక తప్పించుకోలేడు




హైదరాబాద్: ప్రముఖ యూట్యూబర్ హర్ష సాయి కేసులో నార్సింగ్ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. అతను విదేశాలకు పారిపోకుండా లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు నార్సింగి పోలీసులు. హర్షసాయి విదేశాలకు పారిపోయేందుకు ప్రయత్నిస్తున్నాడంటూ బాధితురాలు ఇటీవల సైబరాబాద్ సీపీకి ఫిర్యాదు చేసింది. ఇప్పటికే ఆయనపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. హర్ష సాయిపై లైంగిక ఆరోపణలు రావడంతో పోలీసులు ఈచర్యలు చేపట్టారు. " మెగా" సినిమా కాపీ రైట్స్ కోసం తనపై లైంగిక దాడికి పాల్పడ్డారని బాధితురాలు ఫిర్యాదు చేసింది. దీంతో అప్పటి నుంచి పరారీలో హర్ష సాయి ఉన్నాడు. అతని కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## ఎంపీ రఘురాం రెడ్డి కన్నీటి పర్యంతం

**- బావమరిది నూకల నరేష్ రెడ్డి మృతదేహాన్ని చూసి తట్టుకోలేకపోయిన రామసహాయం**

సాక్షిత ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్:కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి మృతదేహాన్ని చూసి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి కన్నీటి పర్యంతం అయ్యారు. స్వయానా బావమరిది కావడంతో ఆయన మృతిని తట్టుకోలేక పోయారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెంలో



నరేష్ రెడ్డి మృతదేహానికి ఎంపీ నివాళులు అర్పించారు. ఆర్ఆర్ఆర్ తో పాటు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. నరేష్ రెడ్డి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థించారు.

## మద్దులపల్లి మార్కెట్ నిర్మాణ పనులు పున:ప్రారంభం

**- పరిశీలించిన తుంబూరు దయాకర్ రెడ్డి**

సాక్షిత ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్: మద్దులపల్లి మార్కెట్ నిర్మాణ పనులు పున: ప్రారంభం అయ్యాయి. ఆ పనులను కొబ్బరికాయ కొట్టి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం పునః ప్రారంభించారు. అనంతరం పెండింగ్ పనులను పరిశీలించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత బాధ్యులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కల్లెం వెంకటేశ్ రెడ్డి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, డైరెక్టర్ పంతులు నాయక్, మద్ది మల్లా రెడ్డి,



మౌలానా, మద్ది కిశోర్ రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కె.వి. చారి, తమ్మినేని నవీన్, అంబటి సుబ్బారావు, నల్లపునేని కౌశిక్, గురునారాయణ, అంజయ్య, బాణోతు కిశోర్ నాయక్, ఆరెంపుల రామయ్య, బాణోతు హరి, వెంకట నారాయణ, గుడిచుట్టు వెంకన్న తదితరులున్నారు. తదనంతరం వార్తా కార్యాలయ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్స్ దుకాణాన్ని ప్రారంభించారు. ఖమ్మం నగరంలోని వైరా రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన జివిమాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.



సాక్షిత : రాయికల్ పట్టణ గూడెటి రెడ్డి సంఘంలో రాయికల్ పట్టణ,మండలానికి చెందిన 40 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 9 లక్షల 66 వేల రూపాయల విలువగల చెక్కులను, 25 మంది ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి , షాది ముభారక్ ద్వారా మంజూరైన 25 లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ మోర హనుమండ్లు, వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుత రావు, ప్యాక్స్ ఛైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి, కమిషనర్ జగదీశ్వర్ గౌడ్,ఎమ్మార్వో ఖయ్యూమ్, ఎంపీడీవోచిరం జీవి,నాయకులు కొల శ్రీనివాస్,రవీందర్ రావు,నాయకులు మద్రిపల్లి శ్రీనివాస్ గౌడ్, మోహన్ ముఖీధ్,జక్కుల చంద్ర శేఖర్, ముత్తన్న, రాజమౌళి,సమల్ల వెను,పల్లపు నర్సయ్య,లక్ష్మి నారాయణ,నరేష్, ప్రవీణ్, మాజీసర్పంచులు,ఎంపీటీసీ లు,ప్రజా ప్రతినిదులు, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గీతన్నలకు కాటమయ్య రక్షణ శిక్షణ

సాక్షిత సూర్యాపేట జిల్లా ప్రతినిధి : కల్లుగీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ (ఎస్) మండలంలోని శనివారం తాటి వనంలో గీతా కార్మికులకు కాటమయ్య రక్షణ శిక్షణ గీత వృత్తిపై ఆధారపడి జీవనం సాగించే గీత కార్మికులుకు ప్రమాదాలు నుండి రక్షించుట కొరకు రాష్ట్ర ప్రభుత్వం గాయాలు కాకుండా నివారించే దుకు రక్షణ కిట్టు ఏర్పాటు చేసిందని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మద్ది అంజిబాబు కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ ప్రభుత్వం



ప్రవేశపెట్టిన కాటమయ్య రక్షణ కిట్టు గీత కార్మికులకు ఎంతో ఉపయకరమైందని దీనిని ఉపయోగించుకోవడం వల్ల ప్రమాదాలన్నీ నివారించవచ్చని ఈ కిట్టుని ఉపయోగించుకోకుండా తాటి చెట్టు ఎక్కి కిందపడితే ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా ఇవ్వదని అందుకని రక్షణ కిట్టు ప్రతి గీత కార్మికుడు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు అబ్బగాని బిక్షం జిల్లా సహాయ కార్యదర్శి ఉయ్యాల నగేష్ కసగాని బ్రహ్మగౌడ్ మూల యల్లయ్యగౌడ్ సిగ శీను అదేవిధంగా ఎక్సైజ్ డిపార్ట్మెంట్ గపూర్ బిసి వెల్ఫేర్ హాస్టల తదితరులు హాజరయ్యారు.

# శ్రీ రామ్ ఫైనాన్స్ ఉద్యోగులకు బాసటగా నిలిచిన సంస్థ

**-నిత్యావసర సామాగ్రి మరియు ఎలక్ట్రానిక్ గృహోపకరణ వస్తువులు వితరణ.**



సాక్షిత ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్: శ్రీ రామ్ ఫైనాన్స్ సంస్థ పురోభివృద్ధికి మూల స్తంభాలైన ఉద్యోగులకు మున్నేరు వరద ప్రవాహానికి ఇబ్బందికరమైన పరిస్థితులు తలెత్తిన సందర్భాలలో సంస్థ యాజమాన్యం వారిని తమ సొంత కుటుంబ సభ్యులుగా భావించి వారికి వివిధ రూపాల్లో సహాయ సహకారాలు అందించారు శ్రీ రామ్ ఫైనాన్స్ తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ జి నరసింహారావు మాట్లాడుతూ ఖమ్మం నగరంలోని కొన్ని ప్రాంతాలలో సంభవించిన మున్నేరు వరద విపత్తుతో గృహపకరణాలను కోల్పోయిన 32 మంది ఉద్యోగులకు 16 లక్షల రూపాయలు విలువ గలిగిన వస్తువులను వైరా రోడ్ లోని శ్రీ రామ్ ఫైనాన్స్ ఖమ్మం జోనల్ ఆఫీస్ నందు శనివారం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఉద్యోగుల భద్రత తమ ప్రధాన బాధ్యత అని వివరించారు వరదల వల్ల తమ సంస్థ ఉద్యోగులు తీవ్ర కష్టనష్టాలు ఎదుర్కోవడం తమ సంస్థ యాజమాన్యాన్ని చాలా బాధించిందన్నారు ఇటువంటి సందర్భాలలో ఆర్థిక సహాయం కంటే గృహోపకరణాలు ఇవ్వడమే సముచితమని యాజమాన్యం భావించిందని పేర్కొన్నారు రిఫ్రిజిరేటర్, టీవీ,గ్యాస్ పొయ్యి, రైస్ కుక్కర్, కుర్చీలు, మిక్సీ, గ్రైండర్ వంటి నిత్య వినియోగ వస్తువులను సంస్థ యాజమాన్యం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకోవడం ఉద్యోగుల పట్ల సంస్థకు ఉన్న గౌరవాన్ని నిబద్ధతను తెలియజేస్తుందన్నారు తమ ఉద్యోగులు కూడా నిరంతరం సంస్థ అభివృద్ధికి కోసం పనిచేయాలని సూచించారు ఇతర సంస్థల వలే కాకుండా శ్రీరామ్ సంస్థ దేశవ్యాప్తంగా తమ శాఖలలో బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగి పట్ల ఇదే రకమైన భావన కలిగి ఉందన్నారు శ్రీ రామ్ ఫైనాన్స్ కుటుంబంలో సభ్యులుగా ఉన్న ప్రతి ఉద్యోగికి ఆర్థిక భరోసా కల్పించేందుకు సంస్థ యాజమాన్యం కట్టుబడి ఉందని తెలిపారు. వరద బాధితులకు సహాయం చేయాలంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు సంస్థ యాజమాన్యం ముఖ్యమంత్రి సహాయ నిధికి కోటి రూపాయలను విరాళం ఇచ్చిందని చెప్పారు. కార్యక్రమంలో సంస్థ వైస్ ప్రెసిడెంట్ నరసింహారావు. అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ సురభి శేఖర్ శ్రీనివాసరెడ్డి. జనరల్ మేనేజర్ వాసుదేవరావు డీ జీ ఎమ్ సుధాకర్. ఆర్ బీ రామారావు. జగన్ రెడ్డి ఏ జీ ఎమ్ రాజ్ కుమార్. ఇమాంపాషా. భక్తవత్సలరావు. శ్రీనివాస్. వీరశేఖర్. జయ ప్రకాష్. విజయ్ కుమార్.మరియు మేనేజర్స్ అండ్ సిబ్బంది పాల్గొన్నారు సంస్థ ఉద్యోగులు హర్షతిరేఖం వ్యక్తం చేసారు.

# పారిశుధ్య సిబందికి చెత్త తరలింపు రిక్షాలు అందజేత..



సాక్షిత మల్కాజిగిరి: నియోజకవర్గం,ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ కమ్యూనిటీ హాల్ లో శనివారం పారిశుధ్య సిబందికి చెత్త తరలింపు రిక్షాలు, 8 పుష్ కార్ట్ నుకార్పొరేటర్ వై.ప్రేమ కుమార్ చేతులమీదగా పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ లోని 4 పారిశుధ్య ఫీల్డ్ అధికారులకు, కార్మికులకు అందజేశారు. కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ పరుశుధ్యంలో ఆదర్శంగా డివిజన్ ను మార్చుటకు అనేక కార్యక్రమలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా బహిరంగా చెత్త వేయు ప్రాంతంలో రంగోలి వేయుట, ఆ ప్రాంతంలో స్వచ్ఛ ఆటో టిప్పర్హూహా తో ఇంటిలోని చెత్త వేయని వారిని గుర్తించి వారిని ఆటోకు అనుసంధానం చేయుట, అవగాహనా కార్యక్రమం.రాలీ, మానవహారం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుచున్నది అని తెలిపినారు. డివిజన్ లోని ప్రజలను ప్రతీ ఇంటిలోని చెత్త ను విధిగా ఆటో కు మాత్రమే అందివ్వాలని స్వచ్ఛ ఆటో టిప్పర్ వారికీ రూ. 100 ప్రతీ నెల ఇవ్వాలని తెలిపినారు. బహిరంగ ప్రదేశాలలో వేయరాదని భయంకర వ్యాదు లకుగురికావద్దని అందుకు ఆసుపత్రులకు డబ్బులు వృధా చేయరాదని విజ్ఞప్తి చేశారు.పారిశుధ్య కార్మికులు విధులలో నిర్లక్ష్యం వహించరాదనీ వర్షాలు అధికంగా వస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని మురికి వాడలలోహూ ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరిన్నారు, సర్కిల్ లో వారంతపు కూరగాయల నార్కెట్స్ 22 ఉన్నాయని అట్టి మార్జెట్ వెస్ట్ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా 15 మంది కార్మికుల చేహూ రాత్రి 10–5 గం. ల లోపు శుభ్ర పరుచుట జరుగుచున్నాడని తెలిపినారు.హూ ప్రస్తుతం పరుశుధ్యం చక్కగా ఉందని ఇంకా మెరుగు పరచవలాససిన అవసరం ఎంతైనా ఉందని అందుకు అదనపు సిబ్బంది అవసరం ఉందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, బ్రహ్మయ్య, సుబ్రహ్మణ్యం, రాము, రామకృష్ణ, రత్నభూషన్,చింత శ్రీనివాస్ శానిటరీ సూపర్ వైజర్, రాములు బుడంపల్లి శ్రీనివాస్,పద్మ శేఖరయ్య, ఎస్ ఎఫ్ ఏ లు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన చింతనిప్పు కృష్ణ చైతన్య

**సంతోష్ మెమోరియల్ టోర్నీలో పాల్గొంటున్న 40 క్రికెట్ జట్లు**




సాక్షిత ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్:స్థానిక ఎస్సార్ అండ్ బిజీ ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం సంతోష్ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బలుసు మురళీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంటును జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతనిప్పు కృష్ణచైతన్య ప్రారంభించారు. సంతోష్ మెమోరియల్ టోర్నమెంట్లో జిల్లా వ్యాప్తంగా పలు మండలాల నుంచి 40 క్రికెట్ క్రీడా జట్లు పాల్గొంటున్నాయి. టోర్నీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతనిప్పు కృష్ణచైతన్య క్రీడాకారులను పరిచయం చేసుకొని ప్రారంభ మ్యాచ్ ను టాస్ వేసి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ సంతోష్ మెమోరియల్ ట్రస్ట్ తరపున క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. జిల్లా నలుమూలల నుంచి పాల్గొన్న క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో గెలుపు ఓటములను స్ఫూర్తిగా తీసుకొని పోటీపడాలి అన్నారు. టోర్నమెంట్ ను నిర్వహిస్తున్న ట్రస్ట్ నిర్వాహకులు సామాజిక బాధ్యతతో క్రీడా, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతకు మార్గదర్శకంగా ఉంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బలుసు మురళీకృష్ణ , ట్రస్ట్ బాధ్యులు కోమటిల్లి సాయి కృష్ణ చైతన్య, కోనపర్తి గోపి, ఆలేటి వెంకటేష్, కొమ్ము మహేష్, కే సాయి, భరత్ చౌదరి, అభి, నాని, హనీష్, పి సాయి, సాయి చందు తదితరులు పాల్గొన్నారు. క్రికెట్ పోటీల నిర్వహణతో కళాశాల మైదానమంతా కోలాహలంగా మారింది.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొమ్మినేపల్లి

**పండితాపురం గ్రామం లో ఇంటింటి సర్వే**

**-పాల్గొన్న డీసీసీబీ డైరెక్టర్ మల్లి బాబు యాదవ్**

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, సాక్షిత: కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో కొమ్మినేపల్లి గ్రామ పంచాయతీ లో గత వారం రోజుల నుండి ఇంటింటి సర్వే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సర్వే కార్యక్రమంలో అర్హులై ఉండి రేషన్ కార్డు లేని వారిని, పెన్షన్ రాని వారిని, ఇల్లు లేనివారిని మరియు గ్రామంలోని వివిధ రకాల సమస్యలను గుర్తించడం జరుగుతుంది. శుక్రవారం నాడు జరిగిన సర్వే కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ స్వయంగా పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ 2006లో ఇలాంటి ఇందిర సర్వే కార్యక్రమాన్ని చేపట్టి గ్రామంలోని లబ్ధిదారులను గుర్తించి నాటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోని నాటి సుజాతనగర్ ఎమ్మెల్యే కీర్తిశేషులు రాం రెడ్డి వెంకటరెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి, వారి సహకారంతో గ్రామంలోనే కాకుండా కామేపల్లిమండల వ్యాప్తంగా రాజకీయాలకతీతంగా వందలాది మందికి పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇండ్లు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు కొత్త పెన్షన్, కొత్త ఇల్లు మంజూరు కాలేదని, 10 సంవత్సరముల పాటు జిల్లాలోనే అతిపెద్ద ఆదాయ వనరులు ఉన్న కొమ్మి నేపల్లి పంచాయతీ నిధులను అధికారులు దుర్వినియోగపరిచారని, కామేపల్లి మండలంలో కాస్తో కూస్తో అభివృద్ధి అయిందంటే అది కేవలం కోరం కనకయ్య వల్లనే సాధ్యపడిందని, మళ్లీ ఇప్పుడు చేపట్టిన సర్వే రిపోర్ట్ ను ప్రస్తుత ఎమ్మెల్యే కోరం కనకయ్య కి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి నివేదించడం జరుగుతుందని, సమస్యల్ని పరిష్కరించడానికి ఈ సర్వే ఎంతో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. కేవలం కాంగ్రెస్ పార్టీ హయాంలోనే గ్రామాల అభివృద్ధి పేదలకు న్యాయం జరుగుతుందని గత



బిఆర్ఎస్ ప్రభుత్వంలో గాని, 2004ముందు ఉన్న ప్రభుత్వంలో గాని ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు. సర్వే కార్యక్రమమును పకడ్బందీగా నిర్వహిస్తున్న సర్వే టీం ను అభినందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను సర్వే గురించి ప్రశ్నించగా సర్వే చాలా బాగుందని, ఇన్నాళు మేము దరఖాస్తులు పెట్టుకుంటే ప్రయోజనం లేకుండా పోయిందని, మా సమస్యల్ని ఇంటింటికి వచ్చి తెలుసుకొని గతంలో కూడా పరిష్కరించడం జరిగిందని, తప్పక మాకు ఈ సర్వే ద్వారా న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శీలం పుల్లయ్య, గుగులోతు రవి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాడిబండ్ల ప్రసాదు, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, కొమ్మి నేపల్లి మత్స్య శాఖ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, మాజీ సర్పంచ్ భానోత్ నరసింహ నాయక్, మేకల మహేష్ బాబు, బద్దల శేఖర్,జక్కంపూడి వెంకటేశ్వర్లు చల్ల నాగేశ్వరరావు బద్దల వీరబాబు, ఉబ్బని నాగార్జున, తిమ్మట్ల అనిల్ కుమార్ ఉబ్బని ఉపేందర్, పల్లపు ప్రతాప్ కుమార్, భూక్య శ్రావణ్ కుమార్, బండి నాగరాజు,బండి ఎల్లయ్య, మేకల లక్ష్మీనారాయణ, రాయల నాగ శంకర్ బాదావత్ నాగరాజు, దేరంగుల తిరపయ్య, తదితరులు పాల్గొన్నారు



సాక్షిత : సారంగాపూర్ మండలం నాగునురు గ్రామంలో భారతరత్న, డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అనంతరం అన్నదాన కార్యక్రమం లో పాల్గొని సంఘం సభ్యులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో ప్యాక్ చైర్మన్ నరసింహారెడ్డి ,నాయకులు బాలే శంకర్, గుర్రాల రాజేందర్ రెడ్డి, సొల్లు సురేందర్ ,మాజీ ZPTC మనోహర్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ రవీందర్ రావు, యూత్ నాయకులు మహేష్, జంగిలి గంగాధరి, బెక్కం శంకర్, శోభన్, అరికిల్ల శంకర్, మాజీ ఉప సర్పంచ్ రాజం,ఆనంద్,ఎంపీడీవో గంగాధర్,మాజీ ఎంపీటీసీ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



సాక్షిత జగిత్యాల జిల్లా:ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు.ప్రభుత్వం లక్ష్మణ్ కుమార్ కామెంట్స్ :–తెలంగాణ రాష్ట్రాన్ని మొత్తం అప్పుల ఉబిలోకి నెట్టేసి మిగులు రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చి గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాష్ట్రాన్ని అప్పుజెప్పారు.రాష్ట్రం ఎంత ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రైతులకు 2 లక్షల రూపాయల వరకు రుణాలను మాఫీ చేయడం జరిగింది..దానిలో భాగంగా జిల్లాకు చెందిన 65,970 మంది రైతులకు,5 వందల కోట్ల రూపాయలతో 2 లక్షల రూపాయల రుణాలను మాఫీ చేయడం జరిగింది.అధి ధర్నాలో పాల్గొన్న వారికి తెలీదా..కొన్ని సాంకేతిక లోపల వల్ల రుణాలు మాఫీ కానీ రైతుల నుండి సంబంధిత వ్యవసాయ అధికారులు దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుంది.ఇప్పటివరకు 4 వేలకు పైగా దరఖాస్తులు రావడం జరిగింది...65 వేలకు పైగా రైతులకు రుణాలు మాఫీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం 4 వేలకు పైగా ఉన్న రైతులకు రుణాలను మాఫీ చేయలేదా..మిగిలిన 4 వేల మంది రైతులకు కూడా పూర్తిగా రుణాలు మాఫీ చేయించే బాధ్యత మేము తీసుకుంటాం...ధర్నాలు చేసిన నాయకులు ఒక్కసారి గుండెమీద చేయి వేసుకొని చెప్పలి. కేసీఆర్ ఎంతమందికి రుణాలను మాఫీ చేశారు. వరదల వల్ల నష్టపోయిన ఎంత మంది రైతులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు

## మూడవ రోజు అన్నపూర్ణ దేవికి ఘనంగా పూజలు

సాక్షిత శంకర్పల్లి : దేవీ నవరాత్రులలో మూడో రోజు అమ్మవారిని శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంలో పూజిస్తారు. కొండకల్ గ్రామం లో అన్నపూర్ణ దేవికి చరణ్ సార్క్ ప్రాజెక్ట్స్ వారి ఆధ్వర్యం లో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం. సాక్షాత్ అన్నపూర్ణా దేవి కటాక్షం. ఆ పరమాత్మే ఆదిభిక్షువుగా భిక్షను స్వీకరించినట్లుగా



మనకు అనేక పురాణ గాథల ద్వారా తెలుస్తోంది. అన్నం ప్రతి జీవిలోనూ ప్రాణశక్తికి ఆధారం. అందుకే మనం భోజనం చేసే ముందు, ప్రతిసారి అన్నం ఆ భగవంతుని ప్రసాదంగా భావించి కృతజ్ఞతలు తెలుపుకుంటే ఎంతో తృప్తిగా ఉంటుందని అన్నారు. అన్నపూర్ణ దేవి పూజకు ప్రజలు పాల్గొన్నారు

## చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా 2025 టి.టి.డి. డైరీ ఆవిష్కరణలో ప్రశాంతి రెడ్డి

సాక్షిత : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు తిరుమల వేంకటేశ్వర స్వామివారికి శుక్రవారం సాయంత్రం పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం నిర్వహించిన డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు దంపతులతో కలిసి 2025 టీటీడీ క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరించారు. ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర దేవాలయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి , టిటిడి ఈవో శ్యామల రావు ఉన్నారు.

# కాళోజి యూనివర్సిటీలో ఎంబిబిఎస్ సీటు సాధించిన చేవెళ్ల విద్యార్థి

## - సన్మానం చేసిన చేవెళ్ల న్యాయవాదులు

సాక్షిత చేవెళ్ల : మట్టిలో పుట్టిన మాణిక్యంలాగా పరిశుద్ధ కార్మికునిగా పనిచేస్తున్న వ్యక్తి కూతురు కాలోజీ యూనివర్సిటీలో ఎంబీబీఎస్ సీటు సంపాదించింది. చేవెళ్ల గ్రామంలో పారిశుద్ధ కార్యాలయంలో పనిచేసే కందవాడ సాయన్న కూతురు కందవాడ హిందు కాళోజి యూనివర్సిటీలో ఎంబిబిఎస్ లో ఫ్రీ సీటు సంపాదించింది. ఈ సందర్భంగా చేవెళ్ల లోని న్యాయవాదులు ఆమెకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా



హిందు మాట్లాడుతూ పెద్ద కాలేజీలో సీటు రావడం చాలా సంతోషంగా ఉంది అని, నేను ఈ సీటు సంపాదించడానికి నా చదువుతోపాటు మా అమ్మ నాన్నల కృషి కూడా ఎంతో ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జనార్ధన్, రాజశేఖర్, కుమార్, రవీందర్,మల్లేష్,రవీందర్, సురేందర్,ఆనంద్ మరియు ఆమె కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



సాక్షిత ::79 వ వార్డు సానిటరీ సిబ్బందిని సన్మానం చేసిన – కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ పరవాడ లంకెలపాలెం 79 వ వార్డు లో పనిచేస్తున్న సానిటరీ సిబ్బంది విజయవాడలో వరదల కారణంగా ఇబ్బందికి గురి అయిన ప్రజలకు సహాయం చేయుట కొరకు 79 వ వార్డు సానిటరీ సిబ్బంది అక్కడికి వెళ్లి పనిచేసే అధికారుల మన్ననలు పొందినందుకు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ సిబ్బందిని సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ విధంగా సేవా కార్యక్రమంలో పాల్గొనీ మన జీ.వీ.ఎం.సీ.నకు మంచి పేరు తీసుకువచ్చిన సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ కోటేశ్వరావు సానిటరీ సెక్రటరీలు కనకేశ్వరరావు, గంగు నాయుడు, వెంకటేష్, మరియు నాయకులు ఎర్ర కోటేశ్వరరావు, మాడిసా వెంకట్రావు, సింగిడి సింహాచలం, గ ల్లా రుద్రకుమార్, హరిత, ఎర్ర అప్పలరాజు, తదితర నాయకులు, పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో రోడ్డు ప్రారంభం

సాక్షిత : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ లోని సుభాష్ చంద్రబోస్ నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 15 లక్షలు మంజూరు చేయించి



ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఎండి నాయక్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, బోయిని వెంకటేష్, బలరాం, పత్తి శ్రీనివాస్, శ్రీనివాస రావు, షేక్ అహ్మద్, అజయ్, పాండు, మహేష్, కాలీమ్, రహీమ్, రహిమాన్, వహీద్, ఆజాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు




సాక్షిత శంకర్‌పల్లి: శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని చైతన్య జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలను కళాశాల యాజమాన్యం శనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యార్థినులు బతుకమ్మ ఆడి నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా బతుకమ్మ పండుగ అనేది తెలంగాణ ఆచార సాంప్రదాయానికి ప్రతీక అని కళాశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ యాదగిరి రెడ్డి, అధ్యాపకులు మల్లికార్జునరావు, యాదయ్య, శ్రీనివాస్, రవీందర్, శ్యామ్, సుమిత్ర, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ శంకర్ నాయక్ ని పరామర్శించిన ఎమెల్సీ శంభీపూర్ రాజు ...

సాక్షిత : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ 27 వ వార్డు కౌన్సిలర్ శంకర్ నాయక్ తల్లి కొర్ర లక్ష్మీ భాయి ఇటీవల మరణించగా ఈరోజు వారి నివాసానికి వెళ్ళి లక్ష్మి బాయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు .. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేటర్లు ఆగం రాజు, బాలాజీ నాయక్, 125 డివిజన్ ప్రెసిడెంట్ విజయ్ రామ్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ మోహన్ నాయక్, వార్డు ప్రెసిడెంట్ అమర్ సింగ్, సీనియర్ నాయకులు రవీందర్ నాయక్, సంజీవ్, వినోద్, ప్రవీణ్ నాయక్, హనుమంత్ నాయక్, కుమార్ నాయక్, దశరథ్ మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ఉచిత ఇసుక హామీ తక్షణమే అమలు చేయాలి..

## - సిఐటియు సత్యనారాయణ




సాక్షిత :- పరవాడ మండలంలో జెఎన్ ఫార్మసిటీ వద్ద శనివారం సిఐటియు ఆధ్వర్యంలో ఉచిత ఇసుక హామీ తక్షణమే అమలు చేయాలని ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తామని ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని గని శెట్టి డిమాండ్ చేశారు. అందరికీ ఇసుక అందుబాటులోకి తెచ్చి, అవినీతిని అరికట్టి, భవన నిర్మాణ కార్మికులకుఉపాధి చూపాలని, నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించాలని గని శెట్టి ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వం కాలంలో ఇసుక లభించకపోవడం, రేట్లు పెరిగి విచ్చలవిడి అవినీతి వలన ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి ఏర్పడిందని గుర్తు చేశారు. ప్రజా సమస్యలు పట్టకుండా కనీసం భవన నిర్మాణాలు చేస్తున్న ప్రజలకు గాని, ఈ రంగంపై ఆధారపడిన కార్మికులకు గాని ప్రయోజనం లేకుండా చేయడంతో ఆ ప్రభుత్వంపై ఆగ్రహంతో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించారు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం ఓటమి ఎన్నికల్లో ఉచితంగా ఇసుక ఇస్తామని హామీ ఇచ్చింది ఈ హామీ నేడు అమలు చేయకపోవడం విచారకరమన్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తికావస్తుందని ఇసుక విషయంలో గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా లేకుండా పోయిందని గని శెట్టి విమర్శించారు. ఇసుక లభించడం లేదని, రవాణా చార్జీలు, ఇతర పేర్లు చెప్పి ఇసుక రేట్లు తగ్గించడం లేదని అన్నారు. కొన్నిచోట్ల అధిక ధరలతో విశాఖ కొనుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కొన్నిచోట్ల ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నేతలు ఇసుకపై పెత్తనం చేస్తున్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి ఉండటం లేదని, ఇసుక విడుదల చేయడానికి ఇల్లు నిర్మాణాలకి ఇసుక అందుబాటులోకి తీసుకొచ్చి ప్రజలకి అందుబాటులో ఉన్న ధరలతో ఇసుక అమ్మకాలు సాగించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పోలమరశెట్టి వీరి నాయుడు, దుర్గారావు, మణి, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు

# సామాన్య భక్తుల సాఫీ దర్శనానికే మా ప్రాధాన్యం

## వీఐపీ పాసులు ఉన్నవారు నిర్దేశ సమయాల్లోనే దర్శనానికి రావాలి

## - జిల్లా కలెక్టర్ డా. జి సృజన



సాక్షిత :- దసరా ఉత్సవాలు మూడో రోజు శ్రీ అన్నపూర్ణాదేవిగా అమ్మవారు దర్శనమిస్తున్నారని.. క్యూలైన్ల ద్వారా భక్తులు అమ్మవారిని ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్శించుకుంటున్నారని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన అన్నారు. దుర్గగుడి మీడియా పాయింట్ వద్ద అమె మాట్లాడుతూ సామాన్య భక్తుల సౌకర్యమే తమ ముఖ్య లక్ష్యం అన్నారు. దర్శనానికి వచ్చే వీఐపీలు తమకు నిర్దేశించిన సమయాల్లోనే రావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఉదయం 8 గంటల నుంచి 10 వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు విఐపిల దర్శనానికి ఏర్పాట్లు చేశామన్నారు. అదే సమయాల్లో వచ్చి అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు. నిర్దేశించిన సమయాల్లో కాకుండా ముందుగా గాని తర్వాత గాని వస్తే 500 రూపాయల క్యూ లైన్లలో పంపుతామన్నారు. వీఐపీ పాస్ లు వున్నవారు ఈ సూచన గమనించి అమ్మవారి దర్శనానికి నిర్దేశ సమయాల్లోనే రావలసిందిగా కలెక్టర్ కోరారు. విజయవాడ నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు మాట్లాడుతూదర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే లక్ష్యంగా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యుల సలహాలు సూచనలు కూడా పరిగణనలోకి తీసుకుంటున్నామని సీపీ తెలిపారు. రూ. 300 టికెట్ దర్శనానికి వెళితే అరగంటలోపే దర్శనమవుతుందన్నారు. నవరాత్రుల సమయంలో నగరంలో ట్రాఫిక్ నియంత్రించామని.. ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. సైబర్ క్రైమ్ గురించి ఈ వేడుకల్లో అవగాహన కల్పిస్తున్నామని సీపీ రాజశేఖర బాబు తెలిపారు. (ఇంద్రకీలాద్రి మీడియా పాయింట్ నుంచి జారీ)

# అన్నపూర్ణ దేవి అలంకారంలో జగన్మాత

## - భక్త జన కోటికి దర్శనం - ఇంద్రకీలాద్రిపై భక్తజన సందోహం



సాక్షిత ఇంద్రకీలాద్రి:దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో మూడవ రోజైన శనివారం జగన్మాత అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్త జనకోటికి దర్శనం ఇచ్చారు. వేకువ ఝామునుంచే భక్తులు ఆలయానికి పెద్ద సంఖ్యలో దర్శనానికి రావడం విశేషం. మానవ కోటి మనుగడకు అవసరమైన ఆహారం అందించే అన్నపూర్ణాదేవి అవతార విశిష్టతను పురాణ గ్రంధాల ద్వారా ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. ప్రపంచంలో ఎవ్వరూ క్షుద్బాతతో ఉండకూడదనేది అన్నపూర్ణాదేవి అవతారంలోని అంతరార్థం. పరమేశ్వరుడికే ఆహారాన్ని బిక్షగా వేసిన అన్నపూర్ణేశ్వరి మాతను ఏకాగ్రతతో ఆరాధిస్తే ప్రతి ఒక్కరికి తమ జీవితంలో సరైన సమయంలో ఆహారం లభిస్తుందని అనేక ఆధ్యాత్మిక గ్రంధాల లోని గాథల ద్వారా రుజువైన సత్యం. హిందువులకు వేదాలపై ఉన్న నమ్మకం ఈనాటిది కాదు. కొన్ని లక్షల సంవత్సరాల క్రితం నుంచీ మన దేశం వేద భూమిగా కొనియాడబడుతోంది. అటువంటి వేదాలలోనే ఆహారం ఎలా లభిస్తుంది అనే విషయంపై మన పూర్వీకులు తెలియజేశారు. కొన్ని పురాణ గాథలను పరిశీలిస్తే మనం ప్రతిరోజు తింటున్న ఆహారానికి, అన్నపూర్ణేశ్వరి మాతను ఎందుకు ఆరాధించాలో మనం తెలుసుకోవచ్చు.

అన్నం ఎలా పుడుతుందనే విషయాన్నికూడా వేదం వివరించింది.

పరబ్రహ్మతత్త్వమునుండియే ఆకాశము ఉద్భవించింది. ఆకాశమునుండి వాయువు, వాయువు నుండి అగ్ని, అగ్నినుండి జలము, జలమునుండి భూమి, భూమినుండి ఔషధులు (మొక్కలు) ఓషధులనుండి అన్నము, అన్నమునుండి ప్రాణి పుడుతున్నాయి. కనుక పురుషాది ప్రాణికోటి అన్నరసమయము. అన్నరసమయుడైన ఈ పురుషుడే ఆ పరమ పురుషుడు. అనగా పరబ్రహ్మతత్త్వము. ఈ విధముగా జీవబ్రహ్మైక్య స్థితిని ప్రసాదించే కరుణామయి అన్నపూర్ణాదేవి.

దీనులకు అన్నము, ఉదకము దానము చేయుటం ధర్మము. దాన్ని ఆచరిస్తే, శ్రేయస్సు, ఆరోగ్యము, సర్వశుభములు కలుగుతాయి. అన్న, ఉదక దానములకు మించిన దానము లేదని, అదే అన్నపూర్ణేశ్వరి ఆరాధన అని పేర్కొన్నది మహాభారతము. ప్రకృతి స్వరూపం ఋతువులు. శక్తిస్వరూపమే ప్రకృతి. అన్నాన్నిచ్చి శారీరకంగా పుష్టివంతులుగా చేసేది, సద్బుద్ధి భిక్ష నొసగి జ్ఞాన పుష్టివంతులగా నొనర్చు కరుణామయి, విశేషంగా అర్చించబడు, మూల ప్రకృతి శక్తి-అన్నపూర్ణాదేవి.

"బిక్షాందేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ"

అని ఆదిశంకరులు ప్రార్థించిన అన్నపూర్ణాష్టకం తప్పనిసరిగా పారాయణ చేయాలి."పూర్ణ మదః పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణముదచ్యతే, పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవా వశిష్యతే"

కనిపించనివన్నీ శక్తిచే నిండి ఉన్నాయి. కనిపించేవి అన్నీకూడా ఆ శక్తి చేత వ్యాప్తములై ఉన్నాయి. అఖిల ప్రపంచమూ ఆ పూర్ణ శక్తినుండే వచ్చింది. అయినా, ప్రపంచమంతా నీ నుండే వచ్చినా, ఇంకా ఆ శక్తి 'పూర్ణమే'. ఆ పూర్ణశక్తియే 'అన్నపూర్ణ'.ఇటువంటి శక్తి కలిగిన అన్నపూర్ణేశ్వరి మాతను దర్శించుకునేందుకు వేలాది మంది సాధారణ భక్తులతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు కూడా అమ్మవారిని దర్శించుకున్నారు. సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, దేవదాయ శాఖ, పోలీస్, రెవెన్యూ, నగరపాలక సంస్థల నుంచి విధులు నిర్వహించేందుకు నియమించబడిన అధికారులు నిరంతరం క్యూలైన్లను, భక్తుల అవసరాలను గుర్తించి ప్రతి భక్తుడికి సంతృప్తికర దర్శన భాగ్యం కల్పించేలా చర్యలు తీసుకున్నారు.

# ఘనంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పుట్టిన రోజు వేడుకలు

సాక్షిత : శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు...

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ జన్మదిన సందర్భంగా శంభీపూర్ లోని కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని మర్యాదపూర్వకంగా కలిశారు... ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు... అనంతరం నియోజకవర్గ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అభిమానులు తదితరులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు...



# మాజీ కేంద్ర మంత్రి కీ.శే గడ్డం వెంకట స్వామి జయంతి వేడుకలు

సాక్షిత ధర్మపురి ప్రతినిధి:-సందర్భంగా వెల్గటూర్ మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని కాకా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..పెద ప్రజలకు అండగా ఉండి అట్టడుగు వర్గాల ప్రజల ఉన్నతికి నిరంతరం పాటుపడిన మహోన్నతమైన వ్యక్తి కాకా గారని,ఆనాటి తెలంగాణ తొలి ఉద్యమంల్లో బుల్లెట్ గాయాలను సైతం లెక్క చేయకుండా తెలంగాణ రాష్ట్రం కోసం గొంతు విప్పిన మహనీయుడనీ,సోనియా గాంధీ ని ఒప్పించి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ప్రకటనలో ప్రముఖ పాత్ర వహించడం జరిగిందని,సింగరేణి నష్టాల్లో ఉందని దాన్ని మూసివేయడానికి ప్రయత్నిస్తుంటే కేంద్రంతో



మాట్లాడి దానికి అవసరమైన నిధులను విడుదల చేయించి సింగరేణి కార్మికులకు ఆదుకున్న గొప్ప వ్యక్తి అని,పెద్ద పెల్లి జిల్లాకు సంబంధించి ఇరిగేషన్,పరిశ్రమ,వ్యవసాయం వంటి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడంతో కాకా పాత్ర మరువలేనిదని, ఈ స్థాయిలో ఉన్నానంటే దానికి కాకా ఆశీర్వాదంతోనే అని,వారి కుమారుడు వివేక్ ,మనుమడు వంశి అన్ని విషయాల్లో ప్రత్యేకంగా ధర్మపురి నియోజకవర్గానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని,నేను అసెంబ్లీలో అడుగు పెట్టేటప్పుడు కూడా కాకా విగ్రహానికి పూలమాల వేసి వారిని స్మరించుకుని అసెంబ్లీకి వెళ్ళడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# టి.జి.ఎస్.ఆర్.టి.సి లాజిస్టిక్ సేవల విస్తరణ

సాక్షిత,ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్:

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు బస్టాండ్ లకే పరిమితమైన లాజిస్టిక్ సేవలను గత నెల రోజులలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మండల, గ్రామీణ ప్రాంతాలకు విస్తరించడం జరిగిందని లాజిస్టిక్స్ ఏ.టీ.ఎం.ఏ. పవన్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

లాజిస్టిక్స్ వినియోగదారులందరకు శరణ్ దేవి నవరాత్రులు మరియు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ

టీ.జీ.ఎస్.ఆర్టీసీ లాజిస్టిక్స్ లో అతి తక్కువ ధరలలో బుక్ చేసుకుని వేగంగా,భద్రంగా మీ పార్సెల్ పంపుకోవచ్చని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే కాక ఆంధ్రప్రదేశ్లోని అన్ని ముఖ్యమైన పట్టణాలు మరియు బెంగుళూరు కూడా లాజిస్టిక్ సౌకర్యం కలదని తెలియజేసినారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 35 లాజిస్టిక్ కేంద్రాలు అందుబాటులో కలవని తెలియజేసినారు.బుక్ చేసుకున్న మీ పార్సెల్ గురించి తెలుసుకొనుటకు %app.tgsrtclogistics.co.in% ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు.అతి త్వరలో హోమ్ పికప్ మరియు హోం డెలివరీ సేవలను కూడా అందుబాటులోకి తీసుకురానున్నామని



తెలిపారు. ముందుగా హైదరాబాద్ నందు ఈ సేవలను ప్రారంభించి తర్వాత అన్ని జిల్లాలకు విస్తరింపజేయనున్నామని తెలియజేసినారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లా

టీ.జీ.ఎస్.ఆర్టిసి లాజిస్టిక్స్ సేవల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్ :

ఖమ్మం :9154298583

మదిర :9154298582

సత్తుపల్లి:9154298585

కొత్తగూడెం:9154298587

భద్రాచలం :9154298586

మణుగూరు :9154298588.

# నవోదయ విద్యాలయంలోని ఖాళీ సీట్ల ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోండి : గురుస్వామి రెడ్డి

సాక్షిత (తిరుపతి జిల్లా) నవోదయ విద్యాలయంలోని 9 మరియు 11వ తరగతులలో ఉన్న ఖాళీలను 2025-26 విద్యా సంవత్సరంలో భర్తీ చేయటానికి నిర్వహించనున్న ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని తిరుపతి జిల్లా ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ గురుస్వామి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకోదలచిన వారు 2024 -25 వ సంవత్సరం 8 వ తరగతి చదువుతూ ఉండాలని1-05-2010 కి 31-07-2012 లోపల జన్మించి ఉండాలన్నారు అదేవిధంగా 11వ తరగతికి దరఖాస్తు చేయదలచిన వారు 10వ తరగతి చదువుతూ ఉండాలని 01-06-2008 కి 31-07-2010 లోపల జన్మించి ఉండాలని చెప్పారు. జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలలో చదువుతున్నవారు అర్హులన్నారు.దరఖాస్తు చేసుకోవటానికి ఆఖరి తేదీ 30-10-2024 అని తెలిపారు.ప్రవేశ పరీక్ష 08-02-2025 తేదీ ఉంటుందని చెప్పారు. దరఖాస్తు చేసుకోదలచిన వారు %www.navodaya. gov.in% నందు లాగిన్ అయి దరఖాస్తులు పొందవచ్చునని పేర్కన్నరు.



సాక్షిత : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం %BRS% పార్టీ నాయకులు, దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ శంభిపూర్ కృష్ణ పుట్టినరోజు సందర్భంగా వారిని శాలువాతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి . ఈ కార్యక్రమంలో నాయకులు మల్లారెడ్డి , విరేష్, రమేష్ రెడ్డి ప్రభు లు పాల్గొన్నారు.

## నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో వాణి ఐటిఐ కళాశాలలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, సాక్షితనెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి అన్వేష్ చింతల ఆదేశాల మేరకు, అకౌంట్స్ అండ్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ కమర్తపు భానుచందర్ ప్రోత్సాహంతో, వాణి ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ డి. స్వాతి మరియు డాక్టర్ డి.కిరణ్ కుమార్



సహకారంతో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కళాశాల విద్యార్థులు మరియు ఇతరులు 16 రోజుల పాటు జరిగిన ఈ యొక్క కార్యక్రమం లో భాగంగా ర్యాలీ మరియు, ప్లెడ్జ్ టేకింగ్, పరిశుభ్రత పై జనాలలో అవగాహన వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. అలాగే ఈ యొక్క కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న యువతకు నెహ్రూ యువ కేంద్ర తరపున మై భారత్ లోగో కలిగిన క్యాప్, పెన్,డైరీ అందించడం జరిగింది.

## శ్రీ ఆదర్శ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, సాక్షిత:చింతకాని మండలం నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు తెలంగాణ సాంప్రదాయాన్ని ఉట్టిపడేలా విద్యార్థులు చేసిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పాఠశాలలో



విద్యార్థులు బతుకమ్మ ఆట, పాటలతో సంతోషంగా గడిపారు. బతుకమ్మ వేడుకలు ఆవశ్య కత గురించి పాఠశాల కరస్పాండెంట్ బోడెపుడి కిరణ్ విద్యార్థులకు వివరించారు. వేడుకలు అనంతరం బతుకమ్మలను సమీపంలోని వాగులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయినీలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ రామలింగ చాముండేశ్వరి మహాదేవి నవరాత్రులు

సాక్షిత : కోవూరు మండలం శ్రీశ్రీశ్రీ రామలింగ చాముండేశ్వరి దేవి దేవస్థానం ఆలయ చైర్మన్ పిచ్చుక మధు పర్యవేక్షణలో భక్తుల సమక్షంలో నవరాత్ర మహెూత్సవాలు దేవి శరన్న నవరాత్రులు, 9వ తేదీ దసరా మహెూత్సవాలు, 10వ తేదీ మహాలక్ష్మి దేవి అలంకారంలో అమ్మవారు, 11వ తేదీ మహిషాసుర మర్ధిని అలంకారంలో అమ్మవారు, అలాగే



పల్లకి సేవ ఊరేగింపు, 12వ తేదీ సరస్వతి అలంకారము, శాంతిహెూమము, అంగరంగ వైభవంగా జరుగుతాయి,ఈ నవరాత్రులు ఆలయంలో అమ్మవారికి ఘనంగా పూజలు జరుగుతాయని ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకోవాలని కోవూరు ప్రజలకు తెలియజేస్తున్నామని తెలియజేశారు,నవరాత్రుల్లో అమ్మవారిని దర్శించుకుని పుణ్యహితులై కావాలని తెలిపారు

## సర్వజ్ఞ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబురాలు




ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ సాక్షితఖమ్మం నగరంలో స్థానిక వి.డి.వోస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్వజ్ఞ పాఠశాల ఈ సంబురాలకు వేదిక అయినది. ఈ వేడుకలో చిన్నారులు పట్టు వస్త్రాలను ధరించి బాగా ముస్తాబై తంగేడు, బంతి, చేమంతి పువ్వులతో, బతుకమ్మలను తయారుచేసి గౌరమ్మను ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో పాటలు పాడుతూ, ఆడుతూ చప్పట్లు కొడుతూ విద్యార్థునులు, ఉపాధ్యాయినులు ఎంతో ఉత్సాహంగా ఈ వేడుకను నిర్వహించారు. ఈ వేడుక కనులవిందుగా సాగిందిపాఠశాల డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణా స్త్రీలకు అతి ఇష్టమైన, ముఖ్యమైన పండుగ అని మొదటి రోజు బతుకమ్మను ఎంగిలిపూల బతుకమ్మ అని, చివరి రోజు బతుకమ్మను సద్దుల బతుకమ్మ అని, తొమ్మిది రోజుల పాటు బతుకమ్మను ఆడుతారని, తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేకమైన ఈ పండుగను ప్రాచీనకాలం నుండి సాంప్రదాయకంగా జరుపుకుంటున్నామని తెలియజేశారు. మహిళలకే పరిమితమైన ఈ పండుగ ఒకరి మధ్య ఒకరికి స్నేహభావాన్ని పెంపొందించుకోవటానికి దోహదపడుతుందనీ, ఈ తరం విద్యార్థులకు మన సంస్కృతీ, సాంప్రదాయాలపట్ల గౌరవం మరియు అవగాహన కలిగించుటకు ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు.

పాఠశాల డైరెక్టర్ ఆర్.వి నాగేంద్రకుమార్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించే పెద్ద పండుగ అని, పూలు బాగా వికసించేకాలంలో, జలవనరులు సమృద్ధిగా పొంగి పొరలే సమయంలో బతుకమ్మ పండుగ వచ్చి, భూమితో, జలంతో, మానవ అనుబంధాన్ని సంబరంగా జరుపుకోబ డుతుంది అని చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ఉత్సాహంగా జరుపుకుంటారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ నీలిమ, ఆర్. వి నాగేంద్రకుమార్, పాఠశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు మరియు ఉపదధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# సర్వం మారేలా సర్వే



హైదరాబాద్: భారీ వర్షాలు, వరదలు వస్తే జంట జలాశయాల నుంచి మూసీకి 1.5లక్షల క్యూసెక్కుల వరద వస్తుంది. అంతవరద తట్టుకోవడం ప్రస్తుతం మూసీకి సాధ్యపడుతుందా? లేదా? అనే ప్రశ్నలకు సర్వేతో సమాధానం లభిస్తుంది. చెక్‌డ్యాంల నిర్మాణానికి, నది గర్భంలో పార్కుల అభివృద్ధికి అనువైన స్థలాలు, మహాత్మాగాంధీ బస్టాండును కొనసాగించాలా, మెట్రో రైలు పిల్లర్ల వద్ద ఎలా అభివృద్ధి చేయాలి, పురానాపూల్, ఇతర ఇరుకైన ప్రాంతాల్లో చేపట్టాల్సిన చర్యలపై స్పష్టత వస్తుంది.

మూసీ నదికి త్వరలో మాస్టర్‌ప్లాన్ రాబోతుంది. అందుకు సర్వే చేపట్టేందుకు తాజాగా ఎంఆర్‌డీసీఎల్(మూసీ నది అభివృద్ధి సంస్థ) సింగపూర్ సంస్థను ఎంపిక చేసింది. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే సర్వే ప్రారంభిస్తామని అధికారులు స్పష్టం చేస్తున్నారు. సంస్థ ప్రతినిధులు, నిపుణుల బృందాలు అనేక అంశాల్లో నదిని సర్వే చేస్తుందని, రెండు రకాల డీపీఆర్ (పూర్తిస్థాయి ప్రాజెక్టు నివేదిక)లను రూపొందించనున్నట్లు యంత్రాంగం చెబుతోంది. వాటిలో నది కోసం ఒకటి. ఈస్ట్–వెస్ట్ కారిడార్ అభివృద్ధికి మరొక డీపీఆర్ ఉండనుంది.

పూర్తయిన ఆర్ఎఫ్‌పీ.. మాస్టర్ ప్లాన్ రూపొందించే ప్రక్రియ ఈఓఐ(ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్)తో మొదలైంది. టెండరు నోటిఫికేషన్ ఇవ్వగా.. పది సంస్థలు దరఖాస్తు చేసుకున్నాయి. ఏడింటికి ఎంఆర్‌డీసీఎల్ పేర్కొన్న అర్హతలున్నాయి. మూసీ నది అభివృద్ధికి సరైన ప్రతిపాదనలతో రావాలని ఆ ఏడు సంస్థలను ఆర్ఎఫ్‌పీ (రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్) నోటిఫికేషన్ ద్వారా ఆహ్వానించగా.. ఐదు మాత్రమే ముందుకొచ్చాయి. సాంకేతిక కారణాలతో ఆ టెండరు రద్దయింది. రెండోసారి ఆర్ఎఫ్‌పీ నోటిఫికేషన్ ఇవ్వగా.. రెండు సంస్థలే దరఖాస్తు చేసుకున్నాయి. వాటిలో ఉత్తమ విధానాలతో ముందుకొచ్చిన సింగపూర్ కన్సార్టియంకు ఎంఆర్‌డీసీఎల్ పచ్చజెండా ఊపింది.

నదిలోని నేల స్వభావం, కలుషిత నీటి స్థితిగతులు, శుద్ధి చేయడానికి అవకాశాలు, నది వెడల్పు, బఫర్‌జోన్, ఎక్కడెక్కడ నదిపై వంతెనలు నిర్మించాలి, నీటిని నిల్వ చేసి పడవలు నడపొచ్చా అనేది విశ్లేషిస్తారు. ఎక్కడెక్కడ ఆకాశహర్మ్యాలు నిర్మించవచ్చు, పార్కులు, హెూటళ్ల ఏర్పాటుకు అనువైన స్థలాల వంటి అంశాలపై సర్వేతో అధికారులు చెబుతున్నారు. అదే సమయంలో నదికి ఇరువైపులా కిలోమీటరు ప్రాంతానికి అభివృద్ధి ప్రణాళిక రూపుదిద్దుకోనుందని గుర్తుచేస్తున్నారు. తూర్పు, పడమర నగరాన్ని అనుసంధానిస్తూ మూసీ నదికి ఇరువైపులా రోడ్డు మార్గాన్ని అభివృద్ధి చేయడానికి రెండో ప్రణాళిక రూపుదిద్దుకోనుందని యంత్రాంగం చెబుతోంది.

డీపీఆర్‌తోపాటు పెట్టుబడిదారులనూ.. నదికి మాస్టర్‌ప్లాన్‌లను రూపొందించడమేగాక.. అవసరమైన పెట్టుబడిదారులను తీసుకొచ్చే బాధ్యత కూడా సింగపూర్ ఏజెన్సీ భుజానికెత్తుకుంది. ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉన్న పెట్టుబడిదారులను పీపీపీ లేదా ఈపీసీ పద్ధతుల్లో నది అభివృద్ధిలో భాగస్వామ్యమయ్యేట్లు మధ్యవర్తిత్వం వహించనుందని అధికారులు తెలిపారు.

# వివరాలు సేకరించి.. కార్డు నమోదు చేసి




హైదరాబాద్ : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు సవ్యంగా చేరేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డిజిటల్ కార్డులను కుటుంబాలకు కేటాయించనుంది. ప్రతి నియోజకవర్గంలో రెండు ప్రాంతాలను ఎంపిక చేసి గురువారం నుంచి రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో సర్వే నిర్వహించనుంది. కర్ణాటక ప్రజలకు ఇచ్చిన ‘కుటుంబ’ కార్డుల తరహాలో ఫ్యామిలీ డిజిటల్ కార్డులు ఇక్కడ కూడా ఇవ్వనున్నారు. మరిన్ని కొత్త అంశాలను జోడించి ఫ్యామిలీ డిజిటల్ కార్డులను ఇవ్వాలని నివేదిక సమర్పించింది. సికింద్రాబాద్ జింఖానాగ్రౌండ్స్‌లోని హాకీ మైదానంలో గురువారం సీఎం రేవంత్‌రెడ్డి సర్వేకు శ్రీకారం చుట్టనున్నారు.

భవిష్యత్తు అవసరాలు... సులభంగా పన్నుల చెల్లింపు

సంక్షేమ పథకాలు, పాస్‌పోర్టు దరఖాస్తులకు చిరునామాగా ఉపయోగపడనున్నాయి.

సంక్షేమ పథకాల దరఖాస్తుకు ఆధార్, పాన్, ఇతర కార్డులు లేకున్నా.. డిజిటల్ కార్డు నంబరుతో దరఖాస్తు చేయొచ్చు.

బ్యాంకు రుణాలు, సంక్షేమ పథకాలు తీసుకొని మరోసారి దరఖాస్తు చేస్తే డిజిటల్ కార్డులో తెలుస్తుంది.

ఇంటి పన్నులు, ట్రాఫిక్ చలానాలు, విద్యుత్తు బిల్లులు చెల్లింపులు చేసుకొనే అవకాశం

ఆరోగ్య వివరాల నమోదుతో వైద్యారోగ్యశాఖ హెల్త్ ప్రొఫైల్‌ను పర్యవేక్షించనుంది.

అర్హులైనవారికి న్యాయం..

ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నా అర్హులైనవారికీ అందడంలేదని వారికి న్యాయం చేసేందుకు ఈ డిజిటల్ కార్డులను ప్రవేశపెట్టనుంది. క్షేత్రస్థాయిలో ప్రతి కుటుంబం వివరాలు తెలుసుకునేందుకు వెళ్లే అధికారులకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీచేసింది. ఇంటి యజమానిగా మహిళ పేరు నమోదు చేయాలని తెలిపింది. కుటుంబంలోని అందరి పేర్లు, వివరాలు, ఆధార్ కార్డుల నంబర్లు మాత్రమే తీసుకోనున్నారు. వారు ఒప్పుకొంటే కుటుంబ సభ్యులందరినీ కలిపి ఫోటో తీసుకుంటారు. ఒకే ఇంట్లో తల్లిదండ్రులు, కుమారులు, కోడళ్లు ఉన్నప్పుడు వారు రెండు కుటుంబాలు అని చెబితే.. అధికారులు అదే విధంగా వివరాలను నమోదు చేయనున్నారు. ప్రభుత్వం తరఫున ఇళ్ల స్థలాలు, ఇళ్లకు రుణాలు ఇచ్చేటప్పుడు వీరిని రెండు కుటుంబాలుగా భావించనున్నారు.

## శ్రీ కాళిఅలంకారములో అమ్మవారు

సాక్షిత : శ్రీకన్యకా పరమేశ్వరి దేవస్థానం నవరాత్రులు3వరోజుకోవూరు మండలం శ్రీ మత్క కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో నవరాత్ర మహెూత్సవాలు 3వరోజు భాగంగా శ్రీకాళి అలంకరణలో అమ్మవారు ఉభయకర్తలుగా గ్రంధి శేషయ్య శెట్టి, ఆదెమ్మ, గ్రంధి లక్ష్మయ్య, గోవిందమ్మ, భక్తిశ్రద్ధలతో చేయడం జరిగింది, ఈ నవరాత్రులు



ఆలయంలో అమ్మవారికి ఘనంగా పూజలు జరుగుతాయని ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకోవాలని కోవూరు ప్రజలకు తెలియజేస్తున్నామని తెలియజేశారు, నవరాత్రుల్లో అమ్మవారిని దర్శించుకుని పుణ్యహితులై కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సి.హెచ్ వెంకటేశ్వర్లు, సెక్రెటరీ ఎస్. రమేష్ బాబు, కోశాధికారి మెంటా రమేష్ బాబు, ఆర్యవైశ్యుల యువత బృందం, భక్తులు పాల్గొనడం జరిగింది.

# బిల్లులు రావు.. భవనాలు పూర్తికావు!

మెట్‌పల్లి : మెట్‌పల్లి మండలం కేసీఆర్ తండాలో నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవనమిది. తలుపుల బిగింపు, ఫ్లోరింగ్, రంగులు వేయడం తదితర పనులు మిగిలిపోయాయి. బిల్లులు రాకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదని తెలుస్తోంది. నూతనంగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీ కార్యాలయం గతంలో పాఠశాల భవనంలో కొనసాగగా ప్రస్తుతం మహిళా సంఘం భవనంలోని ఓ గదిలో నిర్వహిస్తున్నారు. సమావేశాల నిర్వహణ, రికార్డులు భద్రపర్చడానికి అటు అధికారులు ఇటు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

పాలనకు కీలకమైన గ్రామ పంచాయతీ కార్యాలయాలకు సొంత భవనాలు కరవయ్యాయి. సమస్యల పరిష్కారం, సమావేశాలు, రికార్డుల నిర్వహణ, అభివృద్ధి పనులు ఇలా అన్నీ ఇక్కడి నుంచే నిర్వహించాల్సి ఉంటుంది. పాలనకు కీలకమైన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు నిధులు మంజూరైనా పలుచోట్ల పనులు ముందుకు సాగడం లేదు. చేసిన పనులకు సకాలంలో బిల్లులు రాకపోవడంతో వేగం తగ్గింది. మరికొన్ని చోట్ల ఇతర కారణాలతో పనులు మొదలవలేదు.

జిల్లాలో కొత్త పంచాయతీలతో పాటు భవనాలు శిథిలావస్థకు చేరిన చోట పాలనకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అద్దె, కమ్యూనిటీ, పాఠశాల, మహిళా సంఘాల భవనాల్లో కొనసాగుతుండటంతో గ్రామసభలు, సమావేశాల నిర్వహణ, రికార్డులు భద్రపర్చడం కష్టంగా మారింది. సుమారు రెండేళ్ల కిందట కొత్త పంచాయతీలతో పాటు భవనాలు శిథిలావస్థకు చేరిన గ్రామాల్లో నూతన పంచాయతీ భవనాల నిర్మాణాలకు దశల వారీగా నిధులు మంజూరయ్యాయి. ఒక్కో భవనానికి రూ.20 లక్షల నిధులను మంజూరు చేశారు. పనులు మొదలై కొన్ని చోట్ల పూర్తయ్యాయి. చాలా చోట్ల పనులను అసంపూర్తిగా వదిలేశారు. సకాలంలో బిల్లులు రావడం లేదని, వడ్డీకి డబ్బులు తెచ్చి భవనాలు నిర్మించామని గుత్తేదారులు వాపోతున్నారు. బిల్లులు ఎప్పుడు మంజూరవుతాయోనన్న అనుమానంతో పనులు చేయడానికి విముఖత చూపుతున్నారు. కొన్ని పంచాయతీ భవనాలు స్థల సమస్య, ఇతర కారణాలతో నేటికి పనులు ప్రారంభం కాలేదు.

మోక్షం కలిగేనా..మెట్‌పల్లి మండలంలో 11 పంచాయతీలకు గాను



నాలుగు పంచాయతీల భవనాలు పూర్తయ్యాయి. రెండుచోట్ల ప్లాస్టరింగ్, మరో రెండు స్లాబు దశలో ఉన్నాయి. కోనరావుపేట, కొండ్రికర్లలో పనులు ప్రారంభం కాలేదు. చెర్లకొండాపూర్‌లో స్థల సమస్య ఏర్పడింది. బిల్లులు రాకపోవడంతో పనుల్లో కదలిక లేదు. జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. ఇటీవల పంచాయతీరాజ్‌శాఖ పెండింగ్ బిల్లుల వివరాలు ప్రభుత్వానికి పంపించినట్లు సమాచారం. గత ప్రభుత్వ హయాంలో నిర్మాణ పనులు ప్రారంభించగా, ఈ ప్రభుత్వ హయాంలో బిల్లులు మంజూరై పనులు పూర్తవుతాయా? లేదా? అని ప్రజలు ఎదురు చూస్తున్నారు.


వడ్డీ కట్టలేక ఇబ్బందులు

కొత్తగా పంచాయతీ ఏర్పడడంతో నూతన భవనానికి రూ.20 లక్షలు మంజూరయ్యాయి. దీంతో పనులు ప్రారంభించి పూర్తి చేశాను. ఏడాదిన్నర కిందట నూతన పంచాయతీ కార్యాలయంలో కార్యకలాపాలు మొదలయ్యాయి. సుమారు రూ.22 లక్షలు ఖర్చు పెట్టాను. రూ.13 లక్షలు మాత్రమే బిల్లులు వచ్చాయి. నిర్మాణ పనులకు తెచ్చిన అప్పుకు వడ్డీ కట్టలేక ఇబ్బందులు పడుతున్నాను. చేసిన పనులకు బిల్లులు త్వరగా మంజూరు చేయాలి.ఆకుల రాజరెడ్డి, విట్టంపేట మాజీ సర్పంచి

## దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న సీఐ, ఎస్ఐ

దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి, నగరేశ్వర స్వామి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో దుబ్బాక సీఐ శ్రీనివాస్, ఎస్సై గంగరాజు పాల్గొన్నారు. ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు చండీ హెూమము, దుర్గా సప్తశతి పారాయణం, సువాసిని పూజ కార్యక్రమాలు కొనసాగుతుంటాయి. దుబ్బాక సర్కిల్ ఇన్ స్పెక్టర్ పి శ్రీనివాస్, ఎస్సై వి గంగరాజు ఆలయానికి విచ్చేసి, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ముదిగొండ ధరణీనాథ శర్మ, అర్చకులు భరద్వాజ సిఐ, ఎస్ఐ కి స్వాగతం పలికి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆశీస్సులను అందజేశారు. ప్రధానార్చకులు ధరణీనాథ శర్మ ఆలయ విశేషాలను వారికి వివరించారు.

# ఊపందుకున్న అమరావతికి నిధుల వరద!




## వేగం పుంజుకోనున్న రాజధాని పనులు!!

విజయవాడ : అమరావతి నిర్మాణంపై తీపికబురు అందింది. ఐదేళ్లుగా నిలిచిపోయిన అమరావతి నిర్మాణ పనులకు ఊతమిచ్చేలా ప్రపంచ బ్యాంక్, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ కన్సార్షియం నుంచి కేంద్ర ప్రభుత్వ హామీతో రుణాన్ని మంజూరు చేయడానికి సమ్మతి తెలిపాయి. గత ఐదేళ్లుగా అమరావతి పనులు నిలిచిపోవడంతో పాటు అంతకు ముందు చేపట్టిన పనులకు సంబంధించి దాదాపు రూ.9వేల కోట్ల మేర బిల్లులు బకాయి చెల్లించాల్సి ఉంది. 2019లో ప్రభుత్వం మారిన తర్వాత ఒక్కసారి అమరావతి పనులు నిలిచిపోయాయి. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పనుల పునరుద్ధరణ ప్రయత్నాలు ప్రారంభించారు. కేంద్ర బడ్జెట్‌లో అమరావతికి నిధులు గ్యారంటీగా ఇస్తామని నిర్మలా సీతారామన్ హామీ ఇచ్చారు. గతంలో ప్రపంచ బ్యాంకు, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకులు అమరావతి నిర్మాణానికి రుణాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చినా రాష్ట్ర ప్రభుత్వం అవసరం లేదని లేఖ రాయడంతో వాటిని ఉపసంహరించుకున్నాయి.రాష్ట్రంలో టీడీపీ సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత గతంలో మంజూరు చేసిన రుణం కోసం ప్రయత్నాలు జరిగాయి. కేంద్ర ప్రభుత్వం కూడా గ్యారంటీగా ఉండటానికి సుముఖత తెలుపడంతో రుణం మంజూరు అంశం కొలిక్కి రానుంది. మరి కొద్ది రోజుల్లో ఆ ప్రక్రియ కొలిక్కి రానుంది. 2025 జనవరి నుంచి అమరావతి నిర్మాణ పనులను ప్రారంభించేందుకు సిఆర్‌డిఏ సిద్ధం అవుతోంది.రాజధాని నిర్మాణం కోసం రూ. 15,000 కోట్ల రుణం ఇచ్చేందుకు వరల్డ్ బ్యాంక్, ఏడీబీ కన్సార్షియం ఆమోదం తెలుపుతూ కేంద్ర ప్రభుత్వానికి సమాచారం ఇచ్చాయి. మొత్తం రూ.15 వేల కోట్లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే సీఆర్డీఏకి అందుతాయని ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు.అమరావతి మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా మౌలిక వసతుల అభివృద్ధి, రాజధాని నిర్మాణం కోసం భూ సమీకరణలో భూములిచ్చిన రైతులకు కేటాయించిన లేఅవుట్లను అభివృద్ధి చేయడం, పరిపాలన నగరంలో శాసనసభ, హైకోర్టు, సచివాలయం, విభాగాధిపతుల కార్యాలయ భవనాల టవర్ల నిర్మాణం వంటి పనులకు రూ.49 వేల కోట్లు ఖర్చు చేయాల్సి ఉంది. ఈ మేరకు సవరించిన అంచనాలను సీఆర్డీఏ ఇటీవల సిద్ధం చేసింది. పాతబాకీలు కూడా భారీగా చెల్లించాల్సి ఉంది. ఇందులో రూ.15 వేల కోట్లను ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే విడుదల కానున్నాయి. ఇప్పటికే టెండర్ల ప్రక్రియను సిఆర్‌డిఏ ప్రారంభించింది.ఏడీబీల నుంచి మంజూరైన రుణం విడుదల కోసం కావాల్సిన ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించారు. ప్రపంచబ్యాంకు బృందం మూడు నాలుగు దఫాలుగా రాజధానిలో పర్యటించింది. ఢిల్లీలో కేంద్ర ఆర్థికశాఖ, ప్రపంచబ్యాంకు, సీఆర్డీఏ అధికారులతో కీలక సమావేశం ముగిసింది. నవంబరు 8న తుది సమావేశం జరుగుతుంది. నవంబర్ 15 నాటికి ఒప్పందాలు పూర్తవుతాయి. ఈ ప్రక్రియ పూర్తయితే రూ.15 వేల కోట్లు మంజూరైనట్టేనని అధికారులు చెబుతున్నారు. రుణం మంజూరుపై ఒప్పందం కుదిరిన వెంటనే మొత్తం రుణంలో 25%గా . రూ.3,750 కోట్లు అడ్వాన్స్ రూపంలో అందుకోవచ్చు. డిసెంబర్ నాటికి ఈ నిధులు అందుతాయని అంచనా వేస్తున్నారు.ప్రపంచ ఆర్థిక సంస్థల నుంచి రుణంగా తీసుకునే మొత్తంలో 90 శాతం కేంద్రమే భరిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ అధికారులు చెబుతున్నారు. బడ్జెట్ ప్రకటనలో కేంద్రం ఇచ్చే సాయాన్ని గ్రాంటుగా పేర్కొనకపోవడం వివాదాస్పదం అయ్యింది. ఆ తర్వాత నిర్మలా సీతారామన్ వివరణ ఇచ్చారు. కేంద్రం ప్రత్యేక ప్యాకేజీ రూపంలో ఈ నిధులను అయా సంస్థల ద్వారా ఇ స్తోంది.ప్రపంచ బ్యాంక్ రుణంపై 15 ఏళ్లపాటు మారటోరియం ఉంటుంది.ఇందుకు చెల్లించే వడ్డీ కూడా 4%లోపే ఉంటుంది. ఆ రుణంలో కేంద్రప్రభుత్వం 90%, రాష్ట్రప్రభుత్వం 10% చొప్పున భరించాల్సి ఉంటుంది. రాష్ట్రప్రభుత్వం చెల్లించాల్సిన 10% నిధుల్లో రూ.1500కోట్లను కూడా కేంద్రం వేరే నిధుల నుంచి సర్దుబాటు చేస్తుందని ఆర్థికశాఖ చెబుతోంది. సవరించిన అంచనాలతో టెండర్లు పిలిచి డిసెంబర్–జనవరి నుంచి అమరావతి పనులను పట్టాలు ఎక్కించేందుకు రెడీ అవుతున్నారుఅమరావతి మాస్టర్ ప్లాన్ లో భాగంగా మౌలిక వసతుల అభివృద్ధి, రాజధాని నిర్మాణం కోసం భూ సమీకరణలో భూములు ఇచ్చిన రైతులకు కేటాయించిన లేఅవుట్లను అభివృద్ధి చేయడం,శాసనసభ, హై కోర్ట్,సచివాలయం విభాగాధిపతుల కార్యాలయాలతో పాటు నవ నగరాలు నిర్మించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. అయితే దాదాపు 50 వేల కోట్ల రూపాయలు దీనికి అవసరం. ఇప్పటికే దీనిపై సీఆర్డీఏ అంచనాలు రూపొందించింది. పాత బకాయిలు కూడా చెల్లించాల్సి ఉంది. అయితే నిధుల సమీకరణలో ఉండగా కేంద్రం ఈ నిధులను సర్దుబాటు చేయడంతో అమరావతి నిర్మాణ పనులు ఊపందుకొనున్నాయి. ఎప్పటికీ కొన్ని నిర్మాణాలకు సంబంధించి టెండర్ల ప్రక్రియ కూడా ప్రారంభమైంది.తాజాగా ప్రపంచ బ్యాంకు నుంచి మంజూరైన రుణం విడుదల కోసం కావాల్సిన ప్రక్రియను ప్రారంభించారు. ప్రపంచ బ్యాంకు బృందం నాలుగుసార్లు అమరావతిని సందర్శించింది.ఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ, ప్రపంచ బ్యాంక్, సి ఆర్ డి ఏ అధికారులతో గురువారం కీలక సమావేశం జరుగుతుంది. నవంబర్ 8న తుది సమావేశం జరగనుంది. నవంబర్ 15 నాటికి ఒప్పందాలు పూర్తవుతాయి. ఈ ప్రక్రియ పూర్తయితే 15 వేల కోట్లు మంజూరైనట్టేనని అధికారులు చెబుతున్నారు. రుణ మంజూరు పై ఒప్పందం కుదిరిన వెంటనే మొత్తం రుణంలో 25% అంటే.. 3750 కోట్లు అడ్వాన్స్ రూపంలో అందుకోవచ్చు. డిసెంబర్ నాటికి ఈ నిధులు అందుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. అదే సమయానికి అమరావతి నిర్మాణ పనులు మొదలు పెట్టాలని ఇదివరకే లక్ష్యంగా పెట్టుకున్నారు.

## ఏపీలో మద్యం దుకాణాల లైసెన్స్ ఫీజు ఆదాయం ఇప్పటి వరకూ ఎంతంటే?




అమరావతి : ఆంధ్రప్రదేశ్ లో మద్యం దుకాణాల లైసెన్స్ కోసం దరఖాస్తుల ప్రక్రియ నాలుగు రోజుల క్రితం ప్రారంభమయింది. అయితే పెద్దగా స్పందన ఈ మూడు రోజుల్లో రావడం లేదు. అయితే ఇందుకు ప్రధాన కారణం టీడీపీ స్థానిక నేతలు కుమ్మక్కై ఎక్కువ మంది లైసెన్స్ ఫీజు కట్టకుండా అడ్డుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా మొత్తం 3,736 వైన్ షాపులు ఏర్పాటు చేయనున్నారు. వీటిలో 10 శాతం అంటే రాష్ట్ర వ్యాప్తంగా 340 దుకాణాలను గీత కార్మికులకు కేటాయించనున్నట్లు ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. ఈ లైసెన్స్ ఫీజును ఒకవేళ మద్యం దుకాణాలు దక్కకపోతే తిరిగి చెల్లించే అవకాశంలేదు.

**లైటసెన్స్ ఫీజును...** మద్యం దుకాణాల లైసెన్స్ పొందేందుకు ఒక వ్యక్తి ఎన్ని దుకాణాలకైనా దరఖాస్తు చేసుకోవచ్చు. పది వేల లోపు జనాభా ఉన్న ప్రాంతాల్లో 50 లక్షల రూపాయలు, 50వేల జనాభా ఉంటే లోపు ఉంటే 55 లక్షల రూపాయలు, ఐదు లక్షలలోపు ఉంటే 65 లక్షల రూపాయలు, ఐదు లక్షలకు పైన జనాభా ఉంటే 85 లక్షల రూపాయల లైసెన్స్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఐదేళ్లు అధికారానికి దూరంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నేతలు నేరుగా లిక్కర్ బిజినెస్ లోకి దిగారు. తమ సానుభూతి పరులకు దుకాణాలు దక్కేలా అనేక చోట్ల ఎమ్మెల్యేలు వత్తిడి తెచ్చి ఎక్కువ మంది దరఖాస్తు చేయకుండా అడ్డుకుంటున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

**మూడు రోజుల్లో అరవై కోట్లు...** అయితే ఇప్పటి వరకూ ఆంధ్రప్రదేశ్ లో ఉన్న మద్యం దుకాణాలకు మూడు రోజుల్లో కేవలం మూడు వేల దరఖాస్తులు మాత్రమే రావడం ఇందుకు నిదర్శనమంటున్నారు. ఈ నెల 9వ తేదీ వరకూ దరఖాస్తుల స్వీకరణకు గడువు ఉంది. అంటే మరో ఐదు రోజుల సమయం ఉంది. లాటరీ పద్ధతిలో మద్యం దుకాణాలను కేటాయించనుండటంతో ఎక్కువ మంది పాల్పడకుండా సిండికేట్ అయి తక్కువ మంది ఒక్కొక్క మద్యం దుకాణానికి లైసెన్స్ ఫీజు చెల్లిస్తున్నట్లు, వారు కూడా బినామీలతో చేయిస్తున్నట్లు కూడా అనుమానాలున్నాయి.

ఇప్పటివరకూ లైసెన్స్ ఫీజు ద్వారా అరవై కోట్ల రూపాయల ఆదాయం మాత్రమే ప్రభుత్వానికి లభించింది. దీంతో మద్యం నుంచి ప్రభుత్వం ఆశించినంత లిక్కర్ లైసెన్స్ ఫీజుల రూపంలో వచ్చే అవకాశం లేదు. ప్రభుత్వం దాదాపు రెండు వేల కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని అంచనా వేసింది.



## ఉచిత ఇసుకపై అసత్య ప్రచారం..

### కఠిన చర్యలకు సీఎం చంద్రబాబు ఆదేశం

అమరావతి: ఉచిత ఇసుకపై సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న అసత్య ప్రచారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కఠిన చర్యలకు వెనుకాడవద్దని గనుల శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనాకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీసేలా జరుగుతున్న ప్రచారంపై సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలను తప్పుదారి పట్టించేలా సాగుతున్న సామాజిక మాధ్యమ ప్రచారానికి అడ్డుకట్ట వేయాలని మీనాను ఆదేశించారు. ఉద్దేశ పూర్వకంగా ఉచిత ఇసుకపై ప్రజల్లో అనుమానాలు రేకెత్తేలా దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం ధ్వజమెత్తారు. కలెక్టర్లు, ఎస్పీలకు తగిన ఆదేశాలు జారీ చేసి, ఈ తరహా వ్యవహారాల పట్ల కఠినంగా వ్యవహరించాలని తెలిపారు.

ప్రభుత్వం నిజాయితీగా అమలు చేస్తున్న ఇసుక విధానంపై జిల్లా స్థాయిలో నిజానిజాలు వెలికితీసి, బాధ్యులు ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని గనులశాఖ ముఖ్యకార్యదర్శికి సీఎం స్పష్టమైన ఆదేశాలిచ్చారు.



# భారీ స్కెచ్‌తో హస్తినకు చంద్రబాబు

## విశాఖ ఉక్కుపై క్లారిటీ వచ్చే అవకాశం...

### ప్రధాని మోదీ - అమిత్‌షాలతో భేటీ - రాష్ట్రానికి రావాల్సిన నిధులపై ప్రత్యేక దృష్టి

విజయవాడ : కేంద్రంలో ఈసారి చంద్రబాబు పాత్ర పెరిగింది.గత ఐదేళ్లుగా గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్నారు చంద్రబాబు. రాష్ట్రంలో అధికారానికి దూరం కాగా..కేంద్రంలో కూడా పరపతి తగ్గింది. అటు బిజెపి అగ్రనేతలు పట్టించుకోలేదు. వారిని కాదని ఇతర జాతీయ పార్టీలతో సంబంధాలు ఏర్పరచుకోలేదు చంద్రబాబు. అయితే ఈ ఎన్నికల్లో అనూహ్యంగా చంద్రబాబు ఇమేజ్ పెరిగింది. రాష్ట్రంలో ఒంటరిగానే టిడిపి 134 అసెంబ్లీ స్థానాలను సాధించింది. కూటమిపరంగా 164 సీట్లతో అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది. తెలుగుదేశం పార్టీ సొంతంగా 16 ఎంపీ సీట్లలో గెలిచింది. కూటమిపరంగా 21 సీట్లతో సత్తా చాటింది. అయితే గత రెండుసార్లు కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ సొంతంగానే అధికారంలోకి రాగలిగింది. కానీ ఈసారి మెజారిటీకి అల్లంతా దూరంలో నిలిచిపోయింది బిజెపి బలం. సరిగ్గా అటువంటి సమయంలోనే నేనున్నాను అంటూ చంద్రబాబు ఎన్డీఏ ఊపిరిలూదారు.మూడోసారి ఎన్డీఏ సుస్థిరతకు చంద్రబాబు అవసరం అనివార్యంగా మారింది. దీంతో చంద్రబాబు ఇమేజ్ అమాంతం పెరిగింది. కేంద్ర ప్రభుత్వంలో టిడిపి చేరింది. టిడిపి కూటమి ప్రభుత్వంలో బిజెపి భాగస్వామ్యం అయ్యింది. అయితే చంద్రబాబు ఇక్కడే ఒక ఎత్తుగడ వేశారు. రాజకీయ ప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనాలకు పెద్ద పీట వేస్తూ కేంద్రం సాయాన్ని పొందేలా పక్కాగా ప్లాన్ చేశారు. అందులో భాగంగానేఅమరావతి రాజధాని నిర్మాణానికి కేంద్ర బడ్జెట్లో 15 వేల కోట్ల రూపాయల సాయం దొరికింది.పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సైతం నిధుల కేటాయింపు జరిగింది. ఈ ఐదేళ్లపాటు ఇలానే సాఫీగా వెళ్లిపోవాలని చంద్రబాబు భావిస్తున్నారు. వీలైనంత వరకు భారీగా కేంద్రం నుంచి నిధులు సమీకరణ చేయాలని భావిస్తున్నారు. చంద్రబాబు ఢిల్లీ వెళ్తున్న ప్రతిసారి రాష్ట్రానికి ఏదో ఒక ప్రయోజనందక్కుతూ వస్తోంది. ఈ తరుణంలో ఈ నెల ఏడున చంద్రబాబు ఢిల్లీ వెళ్ళనున్నారు.

దీంతో కేంద్ర సాయం పై ఇప్పుడే చర్చ ప్రారంభం అయ్యింది.చంద్రబాబు రెండు రోజులు పాటు ఢిల్లీలో ఉండనున్నారు. ఈనెల 7న ఢిల్లీ బయలుదేరి వెళ్తారు. 8వ తేదీ సాయంత్రం తిరిగి అమరావతికి వస్తారు. ఢిల్లీ పర్యటనలో ప్రధానంగా విశాఖ ఉక్కు పై కేంద్ర ఆర్థిక, ఉక్కు శాఖల మంత్రుల ఆధ్వర్యంలో జరిగే కీలక సమావేశంలో పాల్గొంటారు. అనంతరం ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాలతో భేటీ అవుతారని తెలుస్తోంది. అయితే దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. ఏపీకి రావలసిన కీలక ప్రాజెక్టులతోపాటు అమరావతి రాజధాని, పోలవరం నిర్మాణం పై వారితో చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం.మరోవైపు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను చంద్రబాబు కలిసి చర్చలు జరపనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే విశాఖ రైల్వే జోన్ తెరపైకి వచ్చిన సంగతి తెలిసిందే. కేంద్రం ఆమోద ముద్ర వేసిన విషయం విధితమే. విశాఖ రైల్వే జోన్ భూమి పూజ ముహూర్తం పై రైల్వే శాఖ మంత్రి తో చర్చించబోతున్నట్లు సమాచారం. రాజధాని అమరావతికి ప్రపంచ బ్యాంకు నిధులు, పోలవరం అంశం పైన చర్చించనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రానికి వరద సాయంతో పాటు ఇతర కేంద్ర ప్రాజెక్టులు, ఏపీకి సంబంధించిన ముఖ్య అంశాలపై కేంద్ర పెద్దలతో సీఎం చర్చిస్తారని అధికార వర్గాలు చెబుతున్నాయి.



## గంటల వ్యవధిలో 600 మంది ఊచకోత..!

పశ్చిమ ఆఫ్రికా దేశం బుర్కినా ఫాసోలో అత్యంత భయానక ఘటన చోటుచేసుకుంది. బర్సాలోగో పట్టణంలో ఉగ్రవాదులు కిరాతకానికి పాల్పడ్డారు. కొన్ని గంటల వ్యవధిలోనే దాదాపు 600 మందిని పిట్టల్ని కాల్చేసినట్లు కాల్చి చంపారు. ఆగస్టులో జరిగిన ఈ దారుణం ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించారు. మృతదేహాలను సేకరించేందుకే మూడు రోజులు పట్టిందట..! ఆగస్టు 24న బర్సాలోగో పట్టణంపై బైక్‌లపై దూసుకొచ్చిన ఉగ్రవాదులు కన్పించినవారిని కాల్చేశారు. మృతుల్లో అత్యధికులు మహిళలు, చిన్నారులే కావడం గమనార్హం. అల్‌ఖైదా, ఇస్లామిక్ స్టేట్ అనుబంధ సంస్థ జమాత్ నుస్రత్ అల్ ఇస్లామ్ వాల్ ముస్లిమిన్ (జేఎన్ఐఎం) మిలిటెంట్లు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. బుర్కినాఫాసోలో మిలిటెంట్లు తరచూ దాడులకు పాల్పడుతుండటంతో ప్రజల భద్రత దృష్ట్యా గ్రామాల చుట్టూ లోతైన కందకాలు తవ్వుకోవాలని అక్కడి మిలిటరీ ఆదేశించింది. దీంతో ఆగస్టు 24న బర్సాలోగో ప్రజలు తవ్వకాలు జరుపుతుండగా ఉగ్రవాదులు వారిని సైనికులుగా భావించి దాడికి పాల్పడ్డారు. ప్రాణభయంతో ప్రజలు పరుగులు పెట్టినా వెంటాడి మరి కాల్పులు జరిపారని ప్రత్యక్ష సాక్షులు చెప్పినట్లు కథనాలు వెల్లడించాయి. తొలుత ఈ ఘటనలో 200 మంది మరణించినట్లు ఐరాస అంచనా వేసింది. కానీ, దాదాపు 600 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తాజాగా గణాంకాలు వెలువడ్డాయి. ఘటన తర్వాత మృతదేహాలను సేకరించేందుకు స్థానిక అధికారులకు మూడు రోజుల సమయం పట్టిందని ఓ ప్రత్యక్ష సాక్షి వెల్లడించారు. ఈ దాడి తర్వాత బుర్కినా ఫాసో వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు జరిగాయి. కానీ, వారిని సైన్యం అణచివేసినట్లు తెలుస్తోంది. ఈ దేశంలో రెండుసార్లు సైన్యం తిరుగుబాటు చేసిన తర్వాత 2022లో పాలన మిలిటరీ జుంటా చేతుల్లోకి వచ్చింది. అప్పటి నుంచి ఇలాంటి ఊచకోతలు తరచూ జరుగుతున్నాయి. గతంలో మిలిటెంట్లకు సహకరిస్తున్నారని ఆరోపిస్తూ రెండు గ్రామాల్లోని దాదాపు 200 మందికి పైగా పౌరులను సైన్యమే కాల్చి చంపడం గమనార్హం.



# ఓపిక నశించింది.. ఇదే చివరి ఛాన్స్..!

దిల్లీ: రేషన్ కార్డుల కోసం ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న వలస కార్మికులకు కార్డుల జారీలో జాప్యం చేస్తున్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. రాష్ట్రాల తీరు ఆందోళనకరమని, ఈ విషయంలో తమకు ఇక ఓపిక నశించిందని పేర్కొంది. "ఈ అంశంలో ఎలాంటి ఉదాసీనతకు చోటు లేదని మరోసారి స్పష్టంగా చెబుతున్నాం. ఇక మాకు ఓపిక నశించింది. మా ఉత్తర్వులను పాటించేందుకు మీకు చివరి అవకాశం ఇస్తున్నాం. లేదంటే మీ కార్యదర్శులు కోర్టుకు రావాల్సి ఉంటుంది" అని సుప్రీంకోర్టు ధర్మాసనం హెచ్చరించింది. ఈ వ్యవహారంపై నవంబరు 19లోగా కేంద్రం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. కొవిడ్ సమయంలో వలస కార్మికులు ఎదుర్కొన్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని.. సర్వోన్నత న్యాయస్థానం 2020లో దీనిపై సుమోటోగా విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే జాతీయ ఆహార భద్రత చట్టం కింద కోటాతో సంబంధం లేకుండా.. ఈ-శ్రమ్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకున్న దాదాపు 8 కోట్ల వలస కార్మికులకు రేషన్ కార్డులు జారీ చేయాలని 2021లో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. అయితే, ఇప్పటివరకు కొన్ని రాష్ట్రాలు మాత్రమే ఈ ప్రక్రియను పూర్తి చేయగా.. మిగతా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు జాప్యం చేస్తున్నాయి. దీంతో సుప్రీంకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది.



# పక్కా వ్యూహం.. 1500 మంది జవాన్లు.. 2 రోజుల ఆపరేషన్

ఛత్తీస్‌గఢ్: దండకారణ్యం ఉలిక్కి పడింది. ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ- నారాయణ్‌పుర్ సరిహద్దులో శుక్రవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 36 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటి వరకు 31 మంది మృతదేహాలను భద్రతాబలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ భారీ ఆపరేషన్ గురించి కీలక వివరాలను పోలీసు ఉన్నతాధికారులు మీడియాకు వెల్లడించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ)కి చెందిన 1500 మంది పోలీసులు పాల్గొన్నట్లు దంతెవాడ అడిషనల్ ఎస్పీ ఆర్కే బర్మన్ తెలిపారు. పక్కా వ్యూహంతో రెండు రోజుల పాటు ఆపరేషన్ చేపట్టినట్లు వెల్లడించారు. అక్టోబరు 3 ఉదయమే ఆపరేషన్ ప్రారంభించినట్లు చెప్పారు. మావోయిస్టులకు చెందిన కంపెనీ నెంబర్ 6, తూర్పు బస్తర్ డివిజన్ దళాలు గవాడి, థుల్‌థులి, నెందూర్, రెంగవయా గ్రామాల్లో ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల నుంచి సమాచారం వచ్చిందని, దానిని రూఢీ చేసుకున్న తర్వాత ఆపరేషన్ చేపట్టామని తెలిపారు. "ఆపరేషన్ చేపట్టేందుకు భద్రతాబలగాలు తీవ్రంగా శ్రమించాయి. మావోయిస్టుల కంట పడకుండా ఎత్తైన కొండ ప్రాంతానికి చేరుకునేందుకు 10 కి.మీ మేర ద్విచక్రవాహనాలపై వెళ్లి, ఆ తర్వాత 12 కి.మీ మేర నడవాల్సి వచ్చింది. శుక్రవారం మధ్యాహ్నం 1 గంట ప్రాంతంలో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య కాల్పులు ప్రారంభమయ్యాయి. నెందూర్, థుల్‌థులి గ్రామాల్లో చీకటి పడేవరకు కొనసాగాయి. శుక్రవారమే 28 మృతదేహాలను స్వాధీనం చేసుకోగా.. శనివారం మరో 3 లభ్యమయ్యాయి. ఈ ఆపరేషన్‌కు సెంట్రల్ రిజర్వ్ పోలీసు బలగాలు కూడా సహకారం అందించాయి." అని ఆర్కే బర్మన్ వెల్లడించారు. మృతి చెందిన మావోయిస్టులను పీపుల్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీకి చెందిన వారిగా గుర్తించామని బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్ పేర్కొన్నారు. మృతదేహాలను పూర్తి స్థాయిలో పరిశీలించిన తర్వాత వారు ఎవరెవరన్నది తెలుతుందని చెప్పారు. ఈ ఆపరేషన్‌లో ఓ జవాన్‌కు తీవ్రంగా గాయాలయ్యాయని, ప్రస్తుతం అతడికి చికిత్స కొనసాగుతున్నట్లు చెప్పారు. భారీ మొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు సుందర్‌రాజ్ తెలిపారు. ఏకే-47 రైఫిల్, ఎస్‌ఎల్‌ఆర్, ఇన్‌సాస్, ఎల్ఎంజీతోపాటు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నామన్నారు. తాజా ఎన్‌కౌంటర్‌తో బస్తర్ రీజియన్‌లో ఈ ఏడాది మృతి చెందిన మావోయిస్టుల సంఖ్య 188కి చేరింది. చివరిగా ఏప్రిల్ 16న కాన్కేర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 29 మంది మృతి చెందారు. వారిలో ఉన్నత కేడర్‌కు చెందిన వారు కూడా ఉన్నట్లు అప్పట్లో పోలీసులు వెల్లడించారు.




# తిరుమలలో వీఐపీ సంస్కృతి తగ్గాలి

తిరుమల: తిరుమల ఆలయ పవిత్రత, నమ్మకం కాపాడేలా పనిచేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. తిరుమలలోని పద్మావతి అతిథిగృహంలో ఆయన సమీక్ష నిర్వహించి మాట్లాడారు. "కొండపై గోవింద నామస్మరణ తప్ప మరో మాట వినిపించకూడదు. ప్రశాంతతకు ఎక్కడా భంగం కలగకూడదు. ఏ విషయంలోనూ రాజీ పడొద్దు. భవిష్యత్ నీటి అవసరాలకు ముందస్తు ప్రణాళిక చాలా అవసరం. అటవీ ప్రాంతాన్ని 72 నుంచి 80 శాతానికి పైగా పెంచాలి. అటవీ సంరక్షణ, అడవుల విస్తరణకు ప్రణాళికతో పని చేయాలి. ప్రసాదాల నాణ్యత ఎల్లప్పుడూ కొనసాగాలి. మరింత మెరుగుపడాలి. తిరుమలలో వీఐపీ సంస్కృతి తగ్గాలి. ప్రముఖులు వచ్చినప్పుడు హడావుడి కనిపించకూడదు. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఉండాలి.. ఆర్భాటం, అనవసర వ్యయం వద్దు. భక్తుల పట్ల తితిదే సిబ్బంది గౌరవంగా వ్యవహరించాలి. దేశవిదేశాల నుంచి ఇక్కడికి వచ్చేవారిని గౌరవించుకోవాలి. స్విమ్స్ సేవలు కూడా మెరుగుపడాలి" అని చంద్రబాబు తెలిపారు. బయో డైవర్సిటీ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. తితిదే సేవలపై భక్తుల నుంచి స్పందన తీసుకునే విధానంపై ప్రశ్నించారు. ప్రతి భక్తుడు అభిప్రాయాలు చెప్పే అవకాశాలు కల్పించాలన్నారు. వారి సూచనల ఆధారంగా సేవలపై తితిదే పనిచేయాలని ఆదేశించారు. ఒక్క తితిదేలోనే కాకుండా అన్ని ఆలయాల్లో ఇది అనుసరించాలని ఆదేశించారు. అభిప్రాయాలు తీసుకునే విధానం తీసుకురావాలని మంత్రి ఆనంకు సీఎం సూచించారు.

ప్రసాదాల తయారీలో వాడే పదార్థాల నాణ్యత బాగుండేలా చూడాలని చెప్పారు. తిరుమలలో రెండోరోజు చంద్రబాబు పర్యటన కొనసాగుతోంది. అత్యాధునిక వకుళామాత సెంట్రలైజ్డ్ కిచెన్‌ను ఆయన ప్రారంభించారు. మంత్రి ఆనం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రిపై ఘనంగా దసరా వేడుకలు.. అన్నపూర్ణాదేవి అలంకారంలో అమ్మవారు



విజయవాడ: ఇంద్రకీలాద్రిపై దసరా వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మూడో రోజు అన్నపూర్ణాదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు. సకల చరాచర సృష్టికి ప్రాణాధారమైన అన్నం ఈ తల్లి దయవల్లనే లభిస్తుంది. అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపం అని పెద్దలు చెబుతారు. ఈ రూపంలో ఆది పరాశక్తిని అర్చిస్తే బుద్ధివికాసం, సమయస్ఫూర్తి, బుద్ధి కుశలత, వాక్‌సిద్ధి, శుద్ధి కలుగుతాయి. మానవుడ్ని సంపూర్ణుడిగా ఈ తల్లి అనుగ్రహిస్తుంది. అమ్మ ధరించిన అక్షయపాత్ర సకల శుభాలను అందిస్తుంది. బిడ్డల ఆకలి తీర్చడానికి ఆదిపరాశక్తి స్వయంగా అన్నపూర్ణాదేవిగా రావడం ఈ అవతార విశేషం. పరిపూర్ణమైన చిత్తంతో ఆరాధించిన వారి సమస్తపోషణా భారాన్ని ఈమె స్వయంగా వహిస్తుంది.

# వైభవంగా తిరుమల బ్రహ్మోత్సవాలు.. చిన్నశేష వాహనంపై శ్రీవారి అభయం



తిరుమల: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు తిరుమలలో వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం ఉదయం స్వామివారిని చిన్నశేష వాహనంపై మాడవీధుల్లో ఊరేగించారు. మురళీకృష్ణుడి అవతారంలో ఆయన భక్తులకు అభయప్రదానం చేశారు. 10 గంటల వరకు చిన్నశేష వాహనసేవ కొనసాగనుంది.

మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు స్నపన తిరుమంజనం, రాత్రి 7 నుంచి 9 గంటల వరకు హంస వాహనసేవ జరిగింది. పురాణ ప్రాశస్త్యం ప్రకారం చిన్నశేషుడిని వాసుకిగా భావిస్తారు. శ్రీవైష్ణవ సంప్రదాయానుసారం భగవంతుడు శేషి, ప్రపంచం శేషభూతం. శేషవాహనం ఈ శేషిభావాన్ని సూచిస్తుంది. చిన్నశేష వాహనాన్ని దర్శిస్తే భక్తులకు కుండలినీయోగ సిద్ధిఫలం లభిస్తుందని ప్రశస్తి.

# బుడమేరు ఆక్రమణలతో విజయవాడ ముంపునకు గురైంది



నెల్లూరు: బుడమేరు ఆక్రమణల కారణంగా విజయవాడ ముంపునకు గురైందని పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు నగరంలో పారుదల కాలువలను ఇవాళ(శనివారం) మంత్రి నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ... 2015లో నెల్లూరు నగరంలో వచ్చిన వరదలకు మునిగిపోయిందని చెప్పారు. నెల్లూరు నగర అభివృద్ధి కోసం సమ్మూలంగా మార్పులు చేస్తున్నామని స్పష్టం చేశారు. బుడమేరు వాగు ఉప్పెనతో ఏడు లక్షల మంది ఇబ్బందులు పడ్డారని మంత్రి నారాయణ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలనుసారం ఆపరేషన్ బుడమేరును అన్ని జిల్లాల్లో అమలు చేస్తున్నామని తెలిపారు. రెవెన్యూ, ఇరిగేషన్, మునిసిపల్ అదికారులతో నెల్లూరులో సమీక్ష నిర్వహించామని అన్నారు. పది రోజుల్లో వాస్తవ పరిస్థితులు అధ్యయనం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చాని తెలిపారు. పది రోజుల తర్వాత కాలువల వైండింగ్ పనులు ప్రారంభిస్తామని అన్నారు. పేదలకు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయం చూపించి కాలువల మరమ్మతులు చేస్తామని అన్నారు. పార్టీలకు అతీతంగా నాయకులు సహకరించాలని.. ఆక్రమణల విషయంలో ఎవరినీ ఉపేక్షించబోమని మంత్రి పొంగూరు నారాయణ హెచ్చరించారు.

# ఆర్గానిక్ చేపల పెంపకం అన్ని రకాలుగా మంచిది

నెల్లూరు, అక్టోబర్ 5: నగరంలో జాతీయ మత్స్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ను ఏర్పాటు చేశారు. రాష్ట్ర ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని కేంద్ర భారీ పరిశ్రమల, ఉక్కు శాఖల సహాయ మంత్రి భూపతి శ్రీనివాస వర్మ ప్రారంభించారు. వీఆర్సీ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను కేంద్రమంత్రి పరిశీలించి ఆపై నిర్వాహకులతో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆర్గానిక్ చేపల పెంపకం అన్ని రకాలుగా మంచిదని తెలిపారు. చేప తినడం వలన అనేక అనారోగ్యాలకు మంచిదని.. చేప నూనె అనేక మందులలో వినియోగిస్తారన్నారు. మత్స్యకారులకు ప్రోత్సాహకంగా పీఎం మత్స్య సంపద యోజన ద్వారా పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామన్నారు. సోమిరెడ్డి అభ్యర్థనను మత్స్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఏపీలో పరిశ్రమల కోసం ఢిల్లీలో కృషి చేస్తున్నారన్నారు. గత పాలకుల నిర్వాకంతో తరలిపోయిన పరిశ్రమలను వెనక్కు తీసుకొచ్చే కృషి చేస్తున్నామని చెప్పారు. పరిశ్రమలకు అనుమతులు, భూమి కేటాయింపుల అవసరాలు త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ పేర్కొన్నారు.

**వాటి పెంపకానికి పెట్టింది పేరు నెల్లూరు: సోమిరెడ్డి** – నెల్లూరు జిల్లాలో రొయ్యలు, చేపలు పెంపకానికి పెట్టింది పేరని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. తమిళనాడు కడలూరు బోట్స్ నిబంధనలను అధిగమిస్తూ వస్తున్నాయని.. కడలూరు బోట్స్ వలన ఆంధ్రప్రదేశ్‌లో మత్సకారులు నష్టపోతున్నారన్నారు. పెద్ద బోట్లల్లో వస్తూ చిన్న చేపలను పట్టుకుపోతూ స్థానిక మత్సకారుల నోళ్లు కొడుతున్నారని మండిపడ్డారు. కడలూరు బోట్స్ తీర ప్రాంతంలో విధ్వంసం చేస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించాలని కోరుతున్నామని చెప్పారు.



# ప్రజల దృష్టిని ఆకర్షించిన పవన్..

జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఒక సభతో ఆంధ్రప్రదేశ్ ప్రజల దృష్టినే కాకుండా దేశ ప్రజల దృష్టిని ఆకర్షించారనే చర్చ జరుగుతోంది. ఇప్పటిరవకు పవన్ కళ్యాణ్‌పై ఎంతోమంది ఎన్నో విమర్శలు చేసిన సందర్భాలు ఉన్నాయి. ఆయనలో స్థిరత్వం లేదని, చెప్పిన మాటకు కట్టుబడి ఉండరంటూ ఎన్నికల ముందు వరకు రాజకీయ పార్టీ నాయకులతో పాటు మరికొందరు తీవ్ర విమర్శలు చేసిన సందర్భాలున్నాయి. ఎన్నికల తర్వాత పవన్ కళ్యాణ్‌పై విమర్శలు చేసేవారి శాతం కొంతవరకు తగ్గింది. ఎన్నికల్లో వంద శాతం సక్సెస్ రేటు సాధించడంతో అప్పటివరకు విమర్శలు ఎదుర్కొన్న పవన్‌పై ప్రశంసల వర్షం కురిసింది. పవన్‌కు రాజకీయ అనుభవం లేకపోయినా.. జనసేన పార్టీని స్థాపించిన తర్వాత నుంచి రాజకీయాల్లో అనేక ఆటుపోట్లను ఎదుర్కొన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వంద శాతం స్ట్రైక్ రేటు సాధించిన తర్వాత కూడా క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంపై దృష్టిపెట్టారు. అంతేకాదు ప్రభుత్వం వేరు, పార్టీ వేరని, ప్రభుత్వ నిర్ణయాలు, కార్యక్రమాల్లో పరిమితులకు మించి పార్టీ నాయకులు తలదూర్చవద్దంటూ సొంత పార్టీ నాయకులను హెచ్చరించారు. దీంతో పవన్ కళ్యాణ్ ఎంత స్పష్టమైన విధానాన్ని కలిగి ఉన్నారో రాష్ట్రప్రజలకు అర్థమైంది. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా తన మంత్రిత్వ శాఖలో సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. అదే సమయంలో జనసేన అధ్యక్షుడిగా సనాతన ధర్మ పరిరక్షణ కోసం ఓ సరికొత్త ఉద్యమానికి నాంది పలికారు. తిరుపతిలో నిర్వహించిన వారాహి సభతో సనాతన ధర్మంపై పవన్ కళ్యాణ్ ఓ స్పష్టమైన విధానాన్ని ప్రకటించడంతో పాటు డిక్లరేషన్‌ను రిలీజ్ చేయడంతో ఈ సభ ప్రజల దృష్టిని విపరీతంగా ఆకర్షించింది. తిరుపతి వారాహి సభతో పవన్ దేశ వ్యాప్తంగా సనాతన ధర్మాన్ని ఆచరించే వ్యక్తులతో పాటు.. ధర్మ రక్షకులు, హిందూ సంఘాల ప్రతినిధుల దృష్టిని ఆకర్షించారు. సనాతన ధర్మ పరిరక్షణకు ఓ ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలనే అభిప్రాయాన్ని బహిరంగ సభ ద్వారా బలంగా చెప్పగలిగారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి హోదాలో పవన్ కళ్యాణ్ చేసిన ఈ ప్రకటన, వారాహి డిక్లరేషన్ దేశ వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఇప్పటివరకు జనసేన ఓ కులానికి పరిమితం చేయగా.. ప్రస్తుతం అన్ని వర్గాలను ఆకట్టుకోవడమే లక్ష్యంగా పవన్ కళ్యాణ్ ముందుకెళుతున్నట్లు తిరుపతి వారాహి సభ స్పష్టం చేస్తోంది. అన్ని మతాలను, ధర్మాలను గౌరవిస్తూనే సనాతన ధర్మాన్ని పరిరక్షించుకునేందుకు తాను వెనుకాడబోనని, జాతీయ, రాష్ట్ర స్థాయిలో సనాతన ధర్మం పరిరక్షణకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని పవన్ కళ్యాణ్ డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌ను నెరవేర్చుకోవడానికి దేశ వ్యాప్తంగా ఉన్న హిందువులు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ఒకే ఒక్క సభతో పవన్ కళ్యాణ్ లక్షలాది మంది ప్రజల దృష్టిని ఆకర్షించగలిగారనే చర్చ జరుగుతోంది.

**సూటిగా.. స్పష్టంగా..** ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఇప్పటిరవకు అన్ని రాజకీయ పార్టీలు ఆచితూచి వ్యవహారిస్తూ వచ్చాయి. సెక్యులర్ పేరిట ఏ మతాన్ని భుజాన్న వేసుకోలేదు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మాత్రం తన అభిప్రాయాన్ని స్పష్టంగా చెప్పారు. ఇతర మతాలను గౌరవిస్తానంటూనే సనాతన ధర్మాన్ని హేళన చేసే వ్యక్తులను సహించబోనని స్పష్టం చేశారు. సెక్యులర్ ముసుగులో సనాతన ధర్మాన్ని అవమానించవద్దని హితవు పలికారు. పవన్ కళ్యాణ్ సనాతన ధర్మంపై తన వైఖరిని స్పష్టం చేయడం ద్వారా.. భవిష్యత్తులో జనసేన పార్టీ మరింత బలాన్ని పుంజుకునే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు.

# సుప్రీంకోర్టు చెప్పినా.. లడ్డూ వివాదంపై రాజకీయమే.. తీరు మార్చుకోని వైసీపీ




తిరుమల లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టు స్వతంత్ర సిట్ ఏర్పాటుచేస్తూ నిర్ణయం తీసుకుంది. సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో ఇద్దరు సీబీఐ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇద్దరు, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి ఒకరితో సిట్ ఏర్పాటు చేయాలని ఆదేశించింది. లడ్డూ తయారీలో ఉపయోగించిన నెయ్యిలో కల్తీ జరిగిందా లేదా అనే విషయంపై ఈ స్వతంత్ర దర్యాప్తు సంస్థ విచారణ చేయనుంది. కల్తీ జరిగిందా లేదా అనే విషయంపై స్పష్టత రావాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణకు ఆదేశించింది. దీనిపై రాజకీయం చేయవద్దని అన్ని రాజకీయ పార్టీలకు సూచించింది. అయినప్పటికీ వైసీపీ మాత్రం తన తీరును మార్చుకోవడంలేదనే చర్చ జరుగుతోంది. సుప్రీం గత విచారణలోనూ, శుక్రవారం నాటి విచారణలోనూ లడ్డూ వివాదాన్ని రాజకీయం చేయవద్దని సూచించింది. కానీ వైసీపీ మాత్రం సుప్రీం ఆదేశాలకు భిన్నంగా వ్యవహారిస్తోందనే ప్రచారం జరుగుతోంది. సుప్రీం తీర్పుతో కూటమి ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలిందని, చంద్రబాబుకు ఎదురుదెబ్బ తగిలిందంటూ వైసీపీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. సుప్రీంకోర్టు లడ్డూ తయారీలో ఉపయోగించిన నెయ్యిలో కల్తీ జరగలేదని స్పష్టం చేయలేదు. కల్తీ జరిగిందా లేదా అనే విషయాన్ని తేల్చడం కోసం స్వతంత్ర దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. దర్యాప్తు సంస్థ నివేదిక ఇవ్వకుండానే లడ్డూ తయారీలో ఉపయోగించిన నెయ్యిలో కల్తీ జరగలేదనట్లు వైసీపీ ప్రచారం చేస్తోంది.

**అసలేం జరిగింది..** తిరుపతి లడ్డూ తయారీలో ఉపయోగించే నెయ్యిని సరఫరా చేసే సంస్థల్లో ఏఆర్ డెయిరీ ఒకటి. ఈ సంస్థ తిరుమలకు పంపించిన నెయ్యి ట్యాంకర్లలో కల్తీ జరిగడంతో గతంలో వెనక్కి పంపిన ఘటనలు ఉన్నాయి. ఈ విషయాన్ని మాజీ టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డితో పాటు.. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అంగీకరించారు. ఈ ఏడాది జులైలో కూడా ఏఆర్ డెయిరీ పంపించిన నెయ్యి స్వచ్ఛంగా లేకపోవడంతో టీటీడీ అధికారులు ఆ నెయ్యిని వెనక్కి పంపించారు. తరచూ ఈ సంస్థ కల్తీ నెయ్యి ట్యాంకర్లను పంపిస్తుండటంతో గతంలో ఈ సంస్థ పంపిణీ చేసిన నెయ్యిని లడ్డూలో ఉపయోగించడంతో లడ్డూ కల్తీ జరిగిందనే అనుమానాన్ని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో పాటు పలు హైందవ సంఘాలు అనుమానించాయి. ఏఆర్ డెయిరీ పంపిణీ చేసే నెయ్యిలో జంతు వ్యర్థాలు కలిశాయని ఎన్‌డీడీబీ నివేదిక ఇచ్చింది. దీంతో లడ్డూ తయారీలో ఉపయోగించిన నెయ్యిలో కల్తీ జరిగి ఉంటుందని, దీనిపై దర్యాప్తు చేయాలనే డిమాండ్ హైందవ సంఘాల నుంచి బలంగా వినిపించింది. గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్లు ఈ వివాదంపై వైసీపీ నేతలు అతిగా స్పందించారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఇది రాజకీయ రంగు పులుముకుంది. కోట్లాదిమంది భక్తుల విశ్వాసాలకు సంబంధించిన అంశం కావడంతో కొందరు వాస్తవాలను నిగ్గు తేల్చాలని సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో స్వతంత్ర ప్రత్యేక దర్యాప్తు బృందంతో విచారణకు ఆదేశించింది. సుప్రీం నిర్ణయం సీఎం చంద్రబాబుకు, టీడీపీకి బిగ్ షాక్ అంటూ వైసీపీ నేతలు ప్రచారం చేస్తున్నారు. మరోవైపు సుప్రీం నిర్ణయాన్ని ఇప్పటికే సీఎం చంద్రబాబు స్వాగతించారు. రాష్ట్రప్రభుత్వానికి చెందిన అధికారులను దర్యాప్తు బృందంలో సుప్రీం భాగస్వామ్యం చేసింది. అయినప్పటికీ వైసీపీ మాత్రం లడ్డూ వివాదంలో ప్రజల దృష్టిని మరల్చేందుకు అసత్య ప్రచారం చేస్తుందని టీడీపీ, జనసేన నాయకులు విమర్శిస్తున్నారు. లడ్డూ వివాదాన్ని రాజకీయాలకు వాడుకోవద్దన్న సుప్రీం నిర్ణయాన్ని ఇప్పటికైనా వైసీపీ గౌరవిస్తుందా లేదా అనేది వేచి చూడాలి.

## గుర్తు పట్టనంత అందంగా 'నాని గ్యాంగ్ లీడర్' సిస్టర్

నాని హీరోగా ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్ గా నటించిన 'నాని గ్యాంగ్ లీడర్' సినిమాలో ముఖ పాత్రలో శ్రియ కొంఱతం కనిపించింది. నాని వెంట ఉండే మొత్తం అయిదు జనరేషన్ ల ఆడవారిలో ఒక అమ్మాయి పాత్రలో శ్రియ కొంఱతం కనిపించింది. నాని ని చెల్లి అంటూ పిలిచి, కొన్ని సన్నివేశాల్లో ఎమోషనల్ గా నటించి మెప్పించిన శ్రియ కొంఱతం ఇప్పుడు గుర్తు పట్టనంత గా మారి పోయింది. ఆ సినిమాలో పెద్ద సోడాబుడ్డి కళ్ళద్దాలు పెట్టిన శ్రియ కొంఱతం ఇప్పుడు మాత్రం అందరి కళ్లు పెద్దవి చేసుకుని చూసే మాదిరిగా చాలా అందంగా కనిపిస్తుంది. నాని గ్యాంగ్ లీడర్ సినిమాలో నటించిన తర్వాత ఆ తర్వాత సినిమాల్లో కనిపించలేదు. ఆమె ను పలువురు ఫిల్మ్ మేకర్స్ సంప్రదించేందుకు ప్రయత్నించినా ఆమె సున్నితంగా తిరస్కరించిందట. సినిమాల్లో నటించాలనే ఆసక్తి ఉన్నప్పటికీ ప్రస్తుతం చదువు పై ఎక్కువ ఫోకస్ పెట్టాలనే ఉద్దేశ్యంతో సినిమాలకు దూరంగా ఉన్నట్లు సమాచారం అందుతోంది. అయితే సోషల్ మీడియాలో మాత్రం శ్రియ రెగ్యులర్ గా అందమైన ఫోటోలను



షేర్ చేస్తూ ఉంటుంది. సోషల్ మీడియాలో శ్రియ కొంఱతంకు దాదాపు 40K ఫాలోవర్స్ ఉన్నారు. శ్రియ గ్యాంగ్ లీడర్ సినిమాలో కళ్లద్దాలు పెట్టుకుని చెల్లి పాత్ర చేయడం ద్వారా ఆ సమయంలో చాలా మంది ఈమె హీరోయిన్ గా పనికి రాదేమో అనుకుని ఉంటారు. కానీ ఇప్పుడు మాత్రం శ్రియ సోషల్ మీడియాలో షేర్ చేస్తున్న ఫోటోలను చూస్తూ ఉంటే ముందు ముందు వరుసగా ఈమె సినిమాలు చేయాలని, అది కూడా హీరోయిన్ గా సినిమాలు చేయాలని నెటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. హీరోయిన్స్ కు ఏమాత్రం తగ్గకుండా శ్రియ కొంఱతం వరుసగా సోషల్ మీడియా పోస్ట్ లు పెట్టడం ద్వారా హీరోయిన్ గా ముందు ముందు ఆఫర్లు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఆ సినిమాలో పద్ధతిగా కనిపించిన శ్రియ కొంఱతం ఈమధ్య సోషల్ మీడియాలో కాస్త బోల్డ్ పిక్చర్స్ షేర్ చేయడంతో పాటు, స్కిన్ షో చేస్తూ ఉంది. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ ఈమె సొంతం అవ్వడం, పైగా ఈమె స్కిన్ షో కు ఓకే చెబుతున్న కారణంగా ముందు ముందు భారీగా సినిమాల్లో నటించే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. హీరోయిన్ పాత్రలకు శ్రియ కొంఱతం లుక్ సరిగ్గా సెట్ అవుతుందని, ఆమె ముందు ముందు టాలీవుడ్ తో పాటు, కోలీవుడ్ లోనూ మంచి ఆఫర్లు దక్కించుకుని సినిమాలు చేస్తుందేమో చూడాలి.

## హీరోయిన్ డెడికేషన్ కు హ్యాట్సాఫ్..!

కెరీర్ లో సక్సెస్ లేకపోతే కొంతమందికి అవకాశం వచ్చినా ఏదో వచ్చిందిలే చేసేద్దాం లే అన్నట్టుగా ఉంటుంది. ముఖ్యంగా అసలేమాత్రం ఫాం లో లేని భామలు కొన్ని ఛాన్స్ లు వచ్చినా అంతగా ఆసక్తి పెట్టలేరు. కానీ తెలుగు అమ్మాయి రీతు వర్మ వాళ్లకి భిన్నంగా ఛాన్స్ వచ్చింది అంటే చాలు దాని కోసం ప్రాణం పెట్టేస్తుంది. హిట్లు ఫ్లాపులు అనేవి కొన్నిసార్లు లక్ ని బట్టి తగులుతాయి. ఐతే సినిమాకు తాము పెట్టాల్సిన ఎఫర్ట్స్, పడాల్సిన కష్టం పడ్డాక ఒకవేళ అది వర్క్ అవుట్ కాకపోయినా సరే అందులో నటించిన హీరోలైనా, హీరోయిన్స్ అయినా పెద్దగా ఫీల్ అవ్వరు. అలాంటి కేటగిరిలోకే వస్తుంది రీతు వర్మ. ఇప్పటివరకు చేసిన సినిమాల్లో సక్సెస్ ల కన్నా ఫ్లాపులే ఎక్కువ అయినా కూడా అమ్మడు ఎక్కడ కాన్ఫిడెన్స్ లూజ్ అవ్వట్లేదు. అందుకే వచ్చిన పాత్రకు తన డెడికేషన్ చూపించి పాత్రకు కొత్త వన్నె తెస్తుంది. ప్రస్తుతం రీతు వర్మ శ్రీ విష్ణుతో శ్వాగ్ సినిమాలో నటించింది.



సినిమాలో ఆమెది చాలా ఇంపార్టెంట్ రోల్ అని తెలుస్తుంది. మూడు తరాల కథలతో వస్తున్న శ్వాగ్ సినిమాలో రీతు వర్మ కూడా రెండు వేరియేషన్స్ ఉన్న పాత్రలో నటించింది. ఐతే ముఖ్యంగా ఒక పాత్ర కోసం అమ్మడు చాలా వెయిట్ లాస్ అయినట్టు తెలుస్తుంది. శ్వాగ్ సినిమాలో రుక్మిణి దేవి పాత్ర కోసం రీతు వర్మ చాలా బరువు తగ్గారట. సినిమా కోసమే తను చేస్తున్న పాత్ర కోసమే రుక్మిణి వెయిట్ లాస్ అయినట్టు తెలుస్తుంది. సినిమా కోసం ఆమె చూపించే డెడికేషన్ చూసిన కొందరు ఇలాంటి వారికి తప్పకుండా సక్సెస్ రావాలని అంటున్నారు. వరుస సక్సెస్ లతో ఫాం లో ఉన్న శ్రీ విష్ణు శ్వాగ్ తో హ్యాట్రిక్ కొడతాడా.. కెరీర్ లో అసలు దూకుడు లేని రీతు వర్మ కెరీర్ లో జోష్ వచ్చేలా చేస్తాడా అన్నది చూడాలి. శ్వాగ్ సినిమాతో రీతు వర్మ తిరిగి ఫాం లోకి రావాలని ఆమె ఫ్యాన్స్ కూడా కోరుతున్నారు. అక్టోబర్ 4న రిలీజ్ అవుతున్న ఈ సినిమా ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి. హసిత్ గోలి డైరెక్ట్ చేసిన శ్వాగ్ సినిమా రిజల్ట్ మీద చిత్ర యూనిట్ అంతా సూపర్ కాన్ఫిడెంట్ గా ఉన్నారు. ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన విషయం తెలిసిందే.




## బాక్సాఫీస్.. సత్యం సుందరం పరిస్థితి ఎలా ఉందంటే..



కార్తీ, అరవింద్ స్వామి కాంబినేషన్ లో 96 ఫేమ్ ప్రేమ్ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఫ్యామిలీ డ్రామా 'సత్యం సుందరం'. ఈ మూవీ సెప్టెంబర్ 28న థియేటర్స్ లోకి వచ్చింది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ 'దేవర' కి కాంపిటేషన్ గా ఈ చిత్రం రావడంతో మూవీ పైన ఎక్కువ ఫోకస్ ఏర్పడింది. ఇంటరెస్టింగ్ కథలతో హీరోగా సినిమాలు చేస్తోన్న కార్తీ ఈ సారి అస్సలు యాక్షన్, ఎలివేషన్ అంశాలు లేకుండా ఫీల్ గుడ్ స్టోరీతో 'సత్యం సుందరం' మూవీ చేశారు. ఈ మూవీ ట్రైలర్ తోనే పాజిటివ్ ఇంప్రెషన్ క్రియేట్ చేసింది. ఎమోషనల్ కంటెంట్ తో '96' లాంటి మూవీ చేసి సక్సెస్ కొట్టిన ప్రేమ్ కుమార్ దర్శకత్వంలో మరోసారి అలాంటి కథాంశంతోనే ఈ చిత్రం రావడంతో కొంత హైప్ క్రియేట్ అయ్యింది. ఈ సినిమాకి మొదటి రోజు మొదటి ఆట నుంచే పాజిటివ్ టాక్ రావడం విశేషం. మంచి ఎమోషనల్ ఎలిమెంట్స్ తో ఒక్క రోజులోనే జరిగిన కథతో 'సత్యం సుందరం' మూవీ చేశారు. మూవీలో కార్తీ పెర్ఫార్మెన్స్ కి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన ప్రశంసలు లభిస్తున్నాయి. 'దేవర' సినిమాని తట్టుకొని సైతం ఈ మూవీ తెలుగులో మంచి వసూళ్లని అందుకోవడం విశేషం. ఐదు రోజుల్లో ఈ మూవీ నైజాంలో 1.40 కోట్ల షేర్ కలెక్షన్స్ ని రాబట్టింది. ఇక ఏపీలో 1.15 కోట్ల షేర్ అందుకుంది. ఓవరాల్ గా ఇప్పటి వరకు తెలుగు రాష్ట్రాలలో 5.20 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ ని ఈ మూవీ కలెక్ట్ చేయగా అందులో 2.55 కోట్ల షేర్ ఉండటం విశేషం. తెలుగులో క్లీన్ హిట్ గా నిలవాలంటే మరో 2 కోట్ల షేర్ వసూళ్లు చేస్తే సరిపోతుంది. దసరా ఫెస్టివల్ హాలిడేస్ కలిసి రానున్న నేపథ్యంలో ఈ 2 కోట్ల షేర్ ఈజీగా అందుకుంటుందని అంచనా వేస్తున్నారు. మరో వైపు వరల్డ్ వైడ్ గా కూడా 'సత్యం సుందరం' సినిమాకి మొదటి 6 రోజుల్లోనే అద్భుతమైన కలెక్షన్స్ వచ్చాయి. తమిళనాడులో 5 రోజుల్లో 16.75 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ అందుకుంది. తెలుగు రాష్ట్రాలలో 5.20 కోట్లు, కర్ణాటకలో 2.10 కోట్ల కలెక్షన్స్ వసూళ్లు చేసింది. కేరళలో 65 లక్షలు, రెస్ట్ ఆఫ్ ఇండియాలో 45 లక్షల గ్రాస్ కలెక్షన్స్ సాధించింది. ఇక ఓవర్సీస్ లో 10.25 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ ని 'సత్యం సుందరం' మూవీ వసూళ్లు చేసిందని తెలుస్తోంది. ఓవరాల్ లో 35.40 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ వస్తే అందులో 17.25 కోట్ల షేర్ ఉంది. ఈ మూవీ పైన 20 కోట్ల బిజినెస్ వరల్డ్ వైడ్ గా జరిగింది. మరో 4 కోట్ల షేర్ అందుకుంటే క్లీన్ హిట్ గా ఈ మూవీ నిలుస్తుంది. తమిళనాడు - 16.75 కోట్లు, తెలుగు రాష్ట్రాలు ల 5.20 కోట్లు, కర్ణాటక - 2.10 కోట్లు, కేరళ - 0.65 కోట్లు, రెస్ట్ ఆఫ్ ఇండియా - 0.45 కోట్లు, ఓవర్సీస్ - 10.25 కోట్లు, టోటల్ వరల్డ్ వైడ్ కలెక్షన్స్ - 35.40 కోట్ల గ్రాస్(17.25 కోట్ల షేర్)

## హీరో విలనిజం.. అలా సెట్ చేశారు..!



ఒకప్పుడు హీరో అంటే కేవలం హీరో పాత్ర మాత్రమే చేసే వారు. కానీ ఇప్పుడు ట్రెండ్ మారింది హీరోలే విలన్లుగా మారి ఫ్యాన్స్ ని మెప్పిస్తున్నారు. హీరో, విలన్ చేసే పాత్ర ఏదైనా ప్రేక్షకులను అలరించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నారు. స్టార్ హీరోల్లో కొందరు తమ ఇమేజ్ ని పక్కన పెట్టి విలన్ గా కూడా అదరగొట్టేస్తున్నారు. అలాంటి వారిలో ముందుగా చెప్పుకోవాల్సి వస్తే టాలీవుడ్ లో రానా ముందుంటాడు. బాహుబలి ఎంత బలవంతుడు అన్నది తెలియాలంటే అతని ప్రతినాయకుడు భళ్లాలదేవా ఎంత బలవంతుడో తెలుసుకోవాలి. ఆ సినిమాలో ప్రభాస్, రానా ఫైట్ నెక్స్ట్ లెవెల్ లో ఉంటుంది. అందుకే సినిమాను సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ హిట్ చేశారు. ఇక తమిళ పరిశ్రమలో ఓ పక్క విజయ్ సేతుపతి హీరోగా లీడ్ సినిమాలు చేస్తూనే విలన్ గా మెప్పిస్తున్నాడు. తెలుగులో ఉప్పెనలో శేషారాయణం రోల్ చేసిన విజయ్ సేతుపతి ఆ సినిమాలో ఆ పాత్రలో ఆయన తప్ప వేరే ఎవరు అంత బాగా చేయలేరని అనిపించేలా చేశారు. ఇక తమిళ్ లో మాస్టర్, విక్రం ఇలా ప్రతి సినిమాలో విలన్ గా ఆడియన్స్ ను అలరిస్తున్నారు. కోలీవుడ్ లో సూర్య కూడా రోలెక్స్ పాత్రలో తనలోని నెగిటివ్ షేడ్ తో అదరగొట్టాడు. రోలెక్స్ ఫుల్ సినిమా కోసం ఆడియన్స్ అంతా ఎదురుచూస్తున్నారు. మలయాళం నుంచి ఫహద్ ఫాజిల్ ఎలాంటి సినిమాలో అయినా నటించే సత్తా ఉన్న నటుడిగా ప్రూవ్ చేసుకుంటున్నాడు. ఫహద్ సినిమాలో ఉన్నాడు అంటే ఒక వెరైటీ రోల్ లో మెప్పిస్తాడని ఫిక్స్ అయ్యారు ఆడియన్స్. పుష్ప సినిమాలో ఫహద్ చేసిన పాత్ర హైలెట్ గా మారింది. పుష్ప 2 లో ఇది నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని టాక్. కన్నడ పరిశ్రమ నుంచి వచ్చిన కిచ్చ సుదీప్ అక్కడ ఆయన స్టార్ హీరో అయినా తెలుగులో ఈగ సినిమాలో విలన్ గా మెప్పించారు. తానొక స్టార్ అయ్యుండి విలన్ గా ఆయన నటించిన తీరు ఇంప్రెస్ చేసింది. ఇప్పటికీ తెలుగులో నెగిటివ్ రోల్ వస్తే చేసేందుకు సిద్ధమని అంటున్నాడు కిచ్చ సుదీప్. స్టార్ హీరోలే కాదు యువ హీరోలు కూడా విలన్ గా మెప్పించేందుకు రెడీ అంటున్నారు. ఈమధ్య సినిమాల్లో విలన్ పాత్రలు కూడా సంథింగ్ స్పెషల్ గా ఉంటున్నాయి కాబట్టి విలన్ గా కూడా నటించి వావ్ అనిపించేస్తున్నారు.

## త్రిష రేర్ రికార్డ్! ఈ మ్యాటర్ తెలుసా?


సీనియర్ బ్యూటీ త్రిష.. ప్రస్తుతం ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్ గా రాణిస్తున్న విషయం తెలిసిందే. ఒకానొక టైమ్ లో టాలీవుడ్ ను ఓ రేంజ్ లో ఏలిన ముద్దుగుమ్మ.. ఇక్కడి స్టార్ హీరోలందరి సరసన సినిమాల్లో నటించి మెప్పించారు. ఇండస్ట్రీలో హీరోయిన్ ఫ్రెండ్ క్యారెక్టర్స్ లో నటిస్తూ కెరీర్ స్టార్ట్ చేసిన త్రిష.. ఇప్పుడు స్టార్ హీరోయిన్ గా మారిపోయారు. ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో యాక్ట్ చేశారు. మరెన్నో హిట్స్ అందుకున్నారు. తెలుగుతో పాటు తమిళంలోనూ నటించి సత్తా చాటారు. అప్పట్లో మోహిని, నాయకి వంటి సినిమాలతో వరుస ఫ్లాపులు మూటుగట్టుకోగా.. త్రిష కెరీర్ క్లోజ్ అయిపోయిందని అంతా అనుకున్నారు. కానీ 96 సినిమాతో ఆమె కెరీర్ మలుపు తిరిగింది. అప్పటి నుంచి సరైన ప్రాజెక్టులు ఎంపిక చేసుకుని అదరగొడుతున్నారు. సెకండ్ ఇన్నింగ్స్ లో వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. బడా ప్రాజెక్టుల్లో నటిస్తూ సందడి చేస్తున్నారు. ఆచితూచి ప్రాజెక్టులు ఎంచుకుంటున్నారు. అదే సమయంలో మంచి హిట్స్ కూడా అందుకుంటున్నారు త్రిష. ఇటీవల పొన్నియన్ సెల్వన్, లియో సినిమాలతో సూపర్ హిట్స్ అందుకున్న త్రిష.. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ తో రెండు చిత్రాలు



చేస్తున్నారు. విడా ముయార్చి, గుడ్ బ్యాడ్ అగ్లీలో యాక్ట్ చేస్తున్నారు. అయితే ఇప్పుడు సోషల్ మీడియాలో త్రిషకు సంబంధించిన ఆసక్తికరమైన వార్త చక్కర్లు కొడుతోంది. తమిళనాడులో రూ.200 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించిన కోలీవుడ్ మూవీస్ అన్నింటిలో త్రిష భాగమవ్వడం విశేషం. ఇదొక రికార్డు అనే చెప్పాలి. లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించిన లియో మూవీ.. తమిళనాడులో దాదాపు రూ.230 కోట్లకు పైగా వసూలు చేసింది. అందులో త్రిష.. దళపతి విజయ్ కు జోడీగా నటించిన విషయం తెలిసిందే. స్టార్ క్యాస్టింగ్ విక్రమ్, ఐశ్వర్యా రాయ్, కార్తీతో కలిసి త్రిష నటించిన.. పొన్నియన్ సెల్వన్-1 రూ.220 కోట్లు రాబట్టింది. రీసెంట్ గా త్రిష స్పెషల్ సాంగ్ చేసిన.. దళపతి విజయ్ ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్- ది గోట్ మూవీ.. రూ. 210 కోట్లకు వసూళ్లను సాధించింది. ది గోట్ మూవీలో మట్టా సాంగ్ కు గాను త్రిష చిందులేసి అందరినీ ఆకట్టుకున్నారు. లాంగ్ గ్యాప్ తర్వాత ఆమె మాస్ సాంగ్ కు డ్యాన్స్ చేయడంతో ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. అయితే కోలీవుడ్ సినిమాస్ తో పాటు టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవికు జోడీగా విశ్వంభరలో నటిస్తున్నారు త్రిష. మాలీవుడ్ లో అఖిల్ పాల్ దర్శకత్వం వహిస్తున్న ఐడెంటిటీలో యాక్ట్ చేస్తున్నారు. మరి త్రిష.. తన అప్ కమింగ్ మూవీస్ తో ఎలాంటి హిట్స్ అందుకుంటారో వేచి చూడాలి.

## సోనమ్ గోల్డ్ స్కర్ట్ సూట్ స్టన్నింగ్

సోనమ్ కపూర్ పరిచయం అవసరం లేదు. ధనుష్ సరసన రాంఝానా లాంటి జాతీయ అవార్డ్ చిత్రంలో నటించిన సోనమ్ పలు సినిమాల్లో అవార్డ్ విన్నింగ్ ప్రదర్శనలతో ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసింది. ఇటీవల సోనమ్ సినిమాలను తగ్గించి తన బిజినెస్‌మేన్ హబ్బీతో కలిసి విదేశాల్లో నివసిస్తోంది. అయినా సోషల్ మీడియాల్లో నిరంతరం తనదైన ఫ్యాషన్ సెన్స్ తో హాట్ టాపిక్ గా మారుతూనే ఉంది. తాజాగా సోనమ్ గోల్డ్ కలర్ స్కర్ట్ సూట్‌లో మెరిసిపోయింది. ఈవెంట్లో మెరిసే కోచర్ స్కర్ట్ సూట్‌లో కనిపించగా.. ఇది తమరా రాల్స్ 2024 కలెక్షన్ నుండి ఎంపిక చేసుకున్న డిజైనర్ లుక్. దీనికి



గొలుసు అలంకరణ.. మోకాళ్ల వరకు ఉన్న దుస్తులకు గోల్డ్ షేడ్స్‌లో ఉన్నాయి. తన అలంకరణకు తగ్గట్టుగా బంగారు నగలతోను అలంకరించుకుంది. చంకీ చైన్ స్టేట్‌మెంట్ గోల్డ్ నెక్లెస్ పెద్ద స్టడ్ చెవిపోగులతో సోనమ్ ఒద్దికగా కనిపించింది. ఈ లుక్ ని డిజైన్ చేసినది ఇంతకీ ఎవరు? అంటే.. మరెవరో కాదు.. ప్రముఖ నిర్మాత, సోనమ్ సోదరి రియా కపూర్ ఈ లుక్ ని డిజైన్ చేసింది. ప్రస్తుతం ఇది అంతర్జాలంలో వైరల్ గా మారింది. సోనమ్ లుక్ కి రియాక్షన్స్ ఒక రేంజులో ఉన్నాయి. ఈ లుక్ అద్భుతంగా ఉందంటూ నటి భూమి పెడ్నేకర్ వ్యాఖ్యానించారు. సోనమ్ భర్త, వ్యాపారవేత్త ఆనంద్ అహూజా వైల్డ్ అని రాశారు. సోనమ్ లుక్‌పైనా, రియా పోస్ట్‌పైనా ఒక అభిమాని వ్యాఖ్యానించాడు. ఫ్యాషన్ ఐకాన్.. ఫ్యాషన్ క్వీన్ అని కొందరు వ్యాఖ్యానించారు. స్కర్ట్ సూట్ లాయలిస్ట్‌లుగా మారుతున్న అనేక మంది ప్రముఖుల్లో సోనమ్ ఒకరు .. బ్లేజర్ ం స్కర్ట్స్ కాంబినేషన్ తో సోనమ్ ప్రత్యేకతను ఆపాదిస్తోందని పలువురు ప్రశంసించారు.

Printed,Published and Owned by : K.MANJULATHA / EDITOR : BEERAM TEJOMURTHY PRINTED AT : SREE SESHA SAI ENTERPRISES,plot no-19,ida,balanagar PUBLISHED AT PLOT NO-128 B, gajularamaram, shapurnagar, suraram, medchal district, ts-500055. RNI NO - TELTEL/2017/73751. CELL NO : 9912188899. EMAIL : sakshithanews@gmail.com